అమృతాంజనవారి
శ్యామరమంధు
అన్ని చర్మ వ్యాధులకు

Regd No M 1118

సంపుటం 46 సంచిక 25

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

సోమవారం 27-4-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయా పైసా

అమృతాంజనము
అమృతాంజని లిమిటెడ్, మద్రాసు-4, బొంబాయి-1, కలకత్తా-7.

ప్రస్తుత సికివ్యవసాయదార్లతోనే సేవాసహకారసంఘాల నిర్మాణం

ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ విషయ నిర్ణయ సభ సూచన

పరపతికి, క్రయవిక్రయసౌకర్యాలకు రాష్ట్ర స్థాయిలో కేంద్రసంస్థ లేర్పర్చాలని సిఫార్సు

["ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి]

ఖమ్మమెట్టు, ఏప్రిల్ 26: సేవా సహకారసంఘాలను ప్రారంభంలో గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేయాలని ప్రస్తుతానికి వాటిని వ్యవసాయదార్లకుమాత్రమే పరిమితం చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయమహాసభలతాలూకు విషయనిర్ణయసభనిన్నమధ్యాహ్నం తీర్మానంచేసింది.

పరపతిసౌకర్యాలకు ఒకటి, మార్కెటింగ్ సౌకర్యాలకు మరొకటి—రాష్ట్రస్థాయిలో రెండు సహకారకేంద్ర (ఎపెక్స్) సంస్థలను నెలకొల్పాలనికూడా ఈ తీర్మానంలో సూచించింది,

తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి బలపరుస్తూ "సహకారసేద్యం మనకేమీ కొత్తదికాదని ఒక తేకంగాఇప్పటికిది అమలులోఉన్నదని" అన్నారు.

ఆర్థికమంత్రిశ్రీకాసుబ్రహ్మానందరెడ్డి, సేవాసహకారసంఘాలను నెలకొల్పడానికి త్వరలోనే శాసనం రాగలదని ప్రకటించారు.

విషయ నిర్ణయసభకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్రం అంతటినుంచీసుమారు రెండు వేలమంది ప్రతినిధులువచ్చారు.

సేవా సహకార సంఘాల పద్ధతిని అమలు జరపాలనే తీర్మానాన్ని ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వల్లూరి బసవరాజు ప్రతిపాదించారు తీర్మానంలో ఉన్నది: "ప్రారంభంలో సేవా సహకార సంఘాలను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చెయ్యాలి. మొదట వ్యవసాయానికే వీటిని పరిమితం చెయ్యాలి రాష్ట్రస్థాయిలో, బ్యాంకింగ్ పరపతి సౌకర్యాలకొకటి, మార్కెటింగ్ సౌకర్యాలకు మరొకటిగా రెండు కేంద్ర (ఎపెక్స్) సహకారసంస్థలను నెలకొల్పాలి. ఇప్పటి సహకార సంస్థలను పునర్వ్యవస్థీకరించాలి. ఒక్కొక్క అభివృద్ధి కేంద్రానికి ఒక్కొక్కటిగా బహుళార్థ సేవాసహకార సంఘాలూ, గ్రామాలలో అటువంటివే ప్రాథమిక సహకార సంఘాలూ ఉండాలి ఒక కార్యవిధానంగా రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలన్నీ సహకార సంస్థలద్వారా జరగాలి. సహకార సంస్థల క్రమంగా పనిచెయ్యడానికి వీలుగా సహకార సంఘాల చట్టాన్ని సవరించాలి.

గ్రామాలలోని పరిస్థితులు బాగుపడడానికి వీలుగా సమర్థవంతంగా శాస్త్రీయపద్ధతులలో వ్యవసాయం జరిపించడమే నాగపూర్ కాంగ్రెసు ఆమోదించిన సహకార వ్యవసాయం తీర్మానం ఉద్దేశమని ప్రదేశ్ కాంగ్రెసు రాజకీయసభల విషయనిర్ణయ సభలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

"సహకార సేద్యం భారతీయ రైతులకు కొత్తకాదు. గ్రామాలలో రైతులమధ్య సహకారం అనేదిలేకుండా జీవితం—ముఖ్యంగా వ్యవసాయజీవితం సాధ్యంకాదు. వ్యవసాయ పనులలో రైతులు పరస్పరం సహకరించుకోంటూగా పంటకాలువలూ, బావులకింద ఆయకట్టులలో ఇటువంటి సహకారం ప్రత్యక్షంగా కనిపిస్తుంది. వ్యవసాయ పనులపట్ల రైతులు పరస్పర సహకారంతోతోడుకోడాన్ని "సంచి"అంటారు. ఇది దేశమంతటా రైతులు అవలంబిస్తున్న పద్ధతి"

గిట్టుబాటుకానిధరాములు

నాగపూరు కాంగ్రెస్ తీర్మానాల ప్రాముఖ్యాన్ని వివరించుతూ ముఖ్యమంత్రి ఇట్లాచెప్పారు "విపరీతంగా జనాభా పెరిగినందున గిట్టుబాటుకాని భూమి ఖండాలు ఎక్కువైనవి. భూమిపై ఒత్తిడి ఎక్కువయినది. పిట్టన్నింటినీ కలిపి సహకార పద్ధతిలో సమర్థవంతంగా

(3 వ పేజీ చూడుడు)

రిటైరైన వారికి పెద్దజీతాలు

భారతీయ వాణిజ్య సంస్థల వైఖరికి నెహ్రూ విచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25. ప్రయివేటు వ్యాపార సంస్థలు చాలా పెద్ద మొత్తాలు జీతాలుగా ఇవ్వడం ముఖ్యంగా ఉద్యోగ విరమణ చేసినవారికి ప్రస్తుత దేశ పరిస్థితుల దృష్ట్యా వాంఛనీయం కాదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు పార్లమెంటు పరిపాలనకు సంబంధించిన భారతీయ సంస్థ ఆవరణలో జరిగిన సభలో ప్రసంగిస్తూ చెప్పారు. పరిస్థితుల కనుగుణంగా తగు ప్రమాణాలతో ఏమయినా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇలా పెద్ద పెద్ద జీతాలివ్వడం వలన ఇండియన్ పబ్లిక్ సర్వీస్‌కు దెబ్బతగులగలదని అన్నారు. ఉద్యోగవిరమణచేసిన వారిని ప్రభుత్వం నియమించడం జరిగినప్పుడు వారికిచ్చే జీతం వారి ప్రస్తుత పింఛను కలిపితే వారి ఉద్యోగ విరమణ కాలం నాటి జీతబత్తెములకు మించి వుండరాదని చెప్పారు అయితే భారతీయ వ్యాపారసంస్థలు బ్రిటిష్ పద్ధతిని అనుసరించి భారీగా ముట్టజెప్పి అవాంఛనీయమైన సంప్రదాయం నెలకొల్పినవన్నారు.

టిబెట్లప్పట్ల సానుభూతి: చైనా ఆగ్రహం

దేశమంతటా నిరసన సభలు

పెకింగ్, ఏప్రిల్ 25: టిబెట్టును చైనాను విడదీయటానికి "విదేశీయులు సాగిస్తున్న కుట్రను" ఖండిస్తూ చైనా అంతటా సభలు సమావేశాలు జరుగుతున్నట్లు పెకింగురేడియో ప్రకటిస్తోంది. "టిబెట్టు స్వాతంత్ర్యాన్ని గూర్చి బ్రిటిషు సామ్రాజ్యవాదులు సృష్టించిన ప్రహసనం ఎన్నటికీ జయప్రదంకాదని 13 వ శతాబ్దంనుంచి చైనాలో అంతర్భాగంగావున్న టిబెట్టులో నవజీవనం ప్రారంభంకావలసిన ముహూర్తం సమీపించిందనికూడా ఈరేడియో ప్రసారం చేసింది.

చైనాలో ప్రజలు సభల ద్వారా, సమావేశాలద్వారా నెల్లడిస్తున్న ఆగ్రహావేశాలనుగూర్చి ఈ రేడియో ఒక గంటపాటు వార్తలు ప్రసారంచేసింది. "బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, భారత విస్తరణకాముకులు తమ మనస్సులను విశదం చేసుకోనిపక్షంలో వారికి శృంగభంగం అవుతుంద"ని హెచ్చరించింది

భారతగీతం "విస్తరణవాదులు" టిబెట్టు విషయమై చేస్తున్న పనులను ఖండిస్తూ పెకింగ్, షాంఘై, టీన్‌త్సిన్‌లలో జరిగిన సభల వార్తలతో తీర్మానాలతో పెకింగు పత్రికలు నిండిపోతున్నాయి.

టిబెట్టు విప్లవాన్ని పూర్తిగా అణిచివేయ గల్గినందుకు సైన్యాన్ని పీపుల్సు డెయిలీ అభినందించింది. ఇందువల్ల సామ్రాజ్యవాగులకు, విదేశీ విస్తరణవాగులకు గట్టి దెబ్బతగిలిందని గూడా ఈ పత్రిక వ్రాసింది

దలైలామా ప్రకటనలు

దలైలామా ఏప్రిల్ 15 న, ఆ తర్వాత ఏప్రిల్ 22 న చేసిన ప్రకటనలనుగురించి గూడా చైనా పత్రికలలో విమర్శలు పడుతున్నాయి. దలైలామా ఏప్రిల్ 22 ప్రకటనను గూర్చి, చైనా వార్తల సంఘం అధ్యక్షుడు షిరోజ్ జోల్‌త్సోతో తన విలేఖరి జరిపిన గోష్ఠిని పీపుల్సు డెయిలీ నేడు ప్రకటించింది. ఇంగులో శ్రీ జోల్‌త్సో, దలైలామా ఏప్రిల్ 22 ప్రకటన అంతా పచ్చి అబద్ధాలతో నిండివున్నదన్నారు

అమెరికా, బ్రిటనల సామ్రాజ్యవాదులు తెరవెనుక వుండి, భారతరాజకీయ వేత్తలను చైనావైపు ఉసికొల్పి చాలా సంతోషిస్తున్నారని క్వాంటాంగ్ డెయిలీ అనే పత్రిక వ్రాసింది.

దలైలామా తేజ్‌పూర్ ప్రకటనలో వున్న విషయాలను, అంతకుముందు ఆయన చైనా అధ్యక్షుడు శ్రీ మావోకు వ్రాసిన ఉత్తరాలలోని విషయాలకు, చేసిన ప్రకటనలో వున్న విషయాలకువున్న తేడాలను హెచ్చి చూపిస్తూ నవచైనా వార్తాసంస్థ ఒక ప్రకటనను జారీచేసింది వీటన్నింటివల్ల దలైలామా తేజ్‌పూర్ ప్రకటనలోవున్న అంశాలకు, ఆయన పూర్వం చెప్పిన మాటలకు ఎంతో తేడా కన్పిస్తున్నదని, కొట్టి ఆ ప్రకటనలోని అంశాలు ఆయన స్వయంగా చెప్పనవి కావని, ఇతరులచేత ఆయనమీద రుద్దబడినవని ఈ ప్రకటనలో నవచైనా వార్తాసంస్థ నేల్పింది

పేరి గత్యంతరంలేదు గనుక 1951 లో చైనా ప్రభుత్వానికి టిబెట్టు అమోదించింది

(3-వ పేజీ చూడుడు)

EMPLOYMENT FOR
S.S.L.C BOYS & GIRLS
FAILED S.S.L.C'S ARE ALSO ELIGIBLE

పరీక్షలలో 3 నెలలు శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి మద్రాసు, కోయంబాతూరు, బెజవాడ, తిరుచ్చి, మధురయందు మంచి ప్రభుత్వ ఉద్యోగములు పొందవచ్చును ప్రభుత్వియములో గుమాస్తాలుగానూ, ఉపాధ్యాయులు ప్లీడరులుగానూ పని చేసేగుంకంటే, ఇది మధ్యతరగతివారు, బాలికలకు నర్సునీ అవకాశము మద్రాసు, బెజవాడ, మధురయందు శిక్షణ యివ్బడును. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారం కలిసి రు. 1/- ఖరీదు మనియార్డరు పంపి లేదా స్వయంగా వెళ్లించి పొందవచ్చును వివరాలకు గాంధీ పురంలోని కాలేజీ ఆఫీసు మీద వ్రాయండి మీకు ప్రాస్పెక్టస్ అందలేదనో కావలెనో లేక తెలుగులో కావలెనో తెలుపవలెను వంటివి వ్రాయండి Principal, Madras College of Engineering, 97 Swami Naicken Street, Chintadripet, Madras 2

ఆరణియార్ ప్రాజక్టుపై సమిష్టి ఆధిపత్యం

కేంద్రం కొత్త ప్రతిపాదన

ఉదకమండలం, ఏప్రిల్ 25: చంగల్పట్ జిల్లాలోని ఆరణియార్ ప్రాజక్టు నిర్వహణకు ఆంధ్రప్రదేశ్-మద్రాసురాష్ట్రి సరిహద్దులబిల్లులో ప్రత్యేకంగా ఒకసరతును ఏర్పాటుచేశారు. దాని ననుసరించి ఈ ప్రాజక్టుపై ఆంధ్ర-మద్రాసుప్రభుత్వాలు రెంటికీ ఉమ్మడి ఆధిపత్యం వుంటుంది.

ఈ ప్రాజెక్టుక్రింద మద్రాసు ప్రభుత్వము దాదాపు కోటి రూపాయలు ఖర్చుచేశారు.

క్లాజు 41 ననుసరించి ఈ ప్రాజక్టుకు సంబంధించినంతవరకు మద్రాసు ప్రభుత్వ అధికారాలు, బాధ్యతలు ఉభయుల అంగీకారంతో జరిగేమార్పులకు లోబడి ఆంధ్రప్రదేశ్, మద్రాసు ఈ రెండు రాష్ట్రాలకు వుంటుంది. సంవత్సరంలోగా అల్లాంటివప్పందం ఏమీ కుదరకపోతే ప్రాజక్టును రెండురాష్ట్రాలుకలిసి నిర్వహించాలని వుత్తర్వుచేసేఅధికారం కేంద్రప్రభుత్వానికి వుంటుంది అయితే ఈ వుత్తర్వుద్వారా జరిగే ఏర్పాటుపరిధిలో ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలమధ్య జరిగే వప్పందానుసారం మార్పుకోవచ్చు

బిల్లులో లోగడ అంగీకరించివున్న పటాస్కర్ సిఫార్సులే పొందుపరచబడివున్నందున మద్రాసు ప్రభుత్వం బిల్లు మరతులకు సవరణలను వేసినీ నూచించకపోవచ్చును

రెపు బిల్లు శాసనసభలో చర్చకు వచ్చినప్పుడు సభ్యులు సూచించే సవరణలను పటాస్కర్ తీర్పును దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం అంగీకరించటమో, నిరాకరించటమో ఆలోచిస్తారు

కృష్ణేవ్ ఆరిగ్వం: పదంతుల ఖండన

మాస్కో, ఏప్రిల్ 25 సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ చాలా తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్నట్లు పాశ్చాత్య పత్రికల్లో వెలువడిన వార్తలు నిజం కావని సోవియట్ అధికారులు తెలిపారు. ఈ వార్త కట్టుకథ అనీ, ఆయన బాగానే ఉన్నారని చెప్పారు. మాస్కోనుంచి వెళ్ళి ఎక్కడికో దక్షిణ ప్రాంతంలో చాలా రోజులనుంచి విశ్రాంతి తీసుకోవడంతో ఈ వార్తలు పొక్కాయి.

అశోక్ మెహతా

బొంబాయి, ఏప్రిల్ 25 భారత-అమెరికాల ఆర్థికసహకారం గురించి వాషింగ్టన్‌లో మే 4, 5 తేదీలలో జరుగనున్న సమావేశంలో పాల్గొనడానికి శ్రీ అశోక్ మెహతా ఇవాళ విమానంలో బయలుదేరి వెళ్ళారు.



కేంద్రపాలితప్రాంతమైన నికోబార్ విద్యార్థులు 25 మంది భారతదేశంలో పర్యటిస్తూ యీ 21 న ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకున్నారు. జేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ అల్వా, యీ బృందాన్ని ప్రధానికి పరిచయం చేశారు.

పోచంపాడు, శ్రీశైలంప్రాజెక్టులు

ద్వితీయప్రణాళికలోనే చేర్చాలని రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం అభ్యర్థన

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 25: తెలంగాణాలో వెనుకబడివున్న ఆరుజిల్లాలలో భూములకు నీరు సరఫరాచేయగల పోచంపాడు ప్రాజెక్టును, రు 20 కోట్లు ఖర్చుకాగల శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టును ద్వితీయప్రణాళికలోనే చేర్చాలని భారతప్రభుత్వాన్ని, ప్రణాళికాసంఘాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకార్యవర్గం నేడు తీర్మానించింది.

శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల అధ్వర్యాన మాత్రమే కాక ప్రత్యేకంగా ప్రజాసంస్థల అధ్వర్యాన కొన్ని కార్యక్రమాలు నిర్వహించే ఏర్పాటుకూడా చేయవలసిందిగా సూచించింది. రాష్ట్రంలో తృతీయ ప్రణాళికా కాలంలో ఖనిజ సంపదల వినియోగం, త్వరితగతిన పరిశ్రమల అభివృద్ధి జరగాలని కోరింది. ఇంకా తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రానికి అవసరమైన పనులగురించి వివరాలు సేకరించి, ప్రణాళికా సంఘానికి, ప్రభుత్వానికి, సిఫార్సుచేసే నిమిత్తం ఉపసంఘం ఏర్పాటుచేయాలని నిశ్చయించింది.

సేవాసహకార సంఘాలు వ్యవసాయదారులకే ప్రస్తుతానికి పరిమితం చేయాలని, పాటిలక్ష్యం ఉత్పత్తి పెంచడం, వ్యవసాయదారుల ఆదాయం పెంచడంగా, ఉండాలని సూచించింది.

విషయ నిర్ణయ సమావేశంలో చర్చకు తొమ్మిది అంశాలు నిర్ణయించారు అంగులో సేవాసహకార సంఘాలు ప్రాథమిక స్థాయిలో సఫలార్థ సాధకమైనవిగా వుండాలని, వాటి అధికారం సాధారణంగా గ్రామపంచాయతీల అధికార ప్రాంతాలకే పరిమితం గావాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో రెండు కేంద్ర ("ఎపెక్స్") సహకార సంస్థలు ఉండాలని, ఇందులో ఒకటి బ్యాంకింగ్, పరపతి విషయాలకు రెండవది మార్కెటింగు విషయాలకు సంబంధించినవై ఉండాలని, అభిప్రాయం వెల్లడించారు ప్రాథమిక స్థాయిలోను, బ్లాక్ స్థాయిలోను, సహకారసంఘాలలో ప్రభుత్వంకూడా పెట్టుబడి తగినంతగా పెట్టాలని ప్రాథమిక సంఘాలకు భీమా వ్యాపారం బాధ్యత అప్పగించితే రాబడి వుండగలదని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక కార్యకలాపాలు సహజంగా ఈ సహకార సంస్థలద్వారా జరగాలని, అవసరమయితే ఈసంస్థలన్నీ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నట్లు ఒక శాసనం రూపొందించాలని కూడా సిఫార్సుచేశారు ప్రస్తుతం ఉన్న సహకార సంస్థలను తిరిగి నిర్మాణం చేయాలని కోరారు.

సమావేశానికి 18 మంది సభ్యులు, ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యా, శాఖల మంత్రులు, రాజ్యసభ సభ్యుడు శ్రీ నర్సోత్తమరెడ్డి సహా 14 మంది ప్రత్యేకాహ్వానితులు వచ్చారు.

కొత్తపేట ఉపఎన్నిక

కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయం సమస్య

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 25. రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు మృతివల్ల శాసనసభలో కొత్తపేట నియోజకవర్గంనుంచి ఏర్పడిన ఖాళీకి కాంగ్రెసు అభ్యర్థిని, అనియోజకవర్గంలోనిమండల కాంగ్రెసు సంఘాలను సంప్రదించి నిర్ణయించే అధికారం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డికి నేడు ఇక్కడ జరిగిన ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం సమావేశం ఇచ్చింది. ఈ ఉప ఎన్నికసందర్భంలో ఎన్నికల ప్రచారం వ్యవహార నిర్వహణకు తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్. పశ్చిం రాజు, విద్యా మంత్రి శ్రీ పట్టాభిరామారావు, దేవాదాయధర్మాదాయాల శాఖమంత్రి శ్రీ ఎ. భగవంతరావు, శ్రీ ఎమ్ వెంకటరాజు, కొండా లక్ష్మణ్ గారలతో ఒక ఉప సంఘాన్ని ఏర్పాటుచేశారు.

స్వ వి.

గ్రీస్‌కు అమెరికా చోదితాస్త్రాలు

ఏథెన్స్, ఏప్రిల్ 25 అమెరికా గ్రీస్‌కు చోదితాస్త్రాలు సరఫరాచేస్తున్నమాట నిజమేనని గ్రీక్ రక్షణశాఖ ఇవాళ నిల్లడిచేసింది

ప్రస్తుతానికిహాక్స్ట్రజాడ్, సైకోవంటి మధ్యరకం చోదితాస్త్రాలను అమెరికా ఇస్తున్నది. ముందు ముందు, సుదూర లక్ష్యాలను కొట్టగల భారీ అస్త్రాలను కూడా అమెరికా సప్లైచేసే అవకాశం లేకపోలేదని, అణ్వాయుధానికి తగ్గట్టుగా గ్రీస్ తన సేనలను సమాయత్తం చేసుకోవాల్సి ఉందని రక్షణశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

సహకారసేద్యం ఉత్తమమని రుజువు చేయడమే విమర్శకులకు జవాబు

కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ స్పష్టీకరణ

హైదరాబాదు, ఏప్రిల్ 26: "సహకారసేద్యం అన్ని విధాలైన సేద్యాలకన్న ఉత్తమమైనదని రుజువుచేయడంకన్న మేము విమర్శకులకు చెప్పగలిగిన వేరుసమాధానం లేదు. సహకారసేద్యము చేసినందువల్ల దేశంలో అధిక ఉత్పత్తికి దోహదం అవుతుందని అది రైతుకు లాభదాయకంగా అవుతుందని కాంగ్రెసు గాఢముగా విశ్వసిస్తోంది" అని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఇవ్వాళ్ళవుదయం ముఖ్యమంత్రి బసలో జరిపిన పత్రికాప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సమావేశంలో హాజరయి వున్నారు

కాంగ్రెసు నాగపూరులో ఆమోదించిన సహకారసేద్య విధానానికి వ్యతిరేకముగా ప్రచారంచేస్తున్న రాజాజీ, రంగా ప్రభృతులపై అఖిలభారతి కాంగ్రెసు ఎట్టి చర్యతీసుకొన తలపెట్టగదనని ప్రశ్నించగా ఎట్టిచర్యను తలపెట్టలేదంటూ శ్రీమతి ఇందిరా గాంధీ సహకారసేద్య విధానము పుల్లుమైనదని రుజువుచేయడం తప్ప వేరుశర్యం లేదన్నారు సహకార సేద్యంవల్ల రైతులకు భూమిమీద వ్యక్తిగతిస్వత్వం పోయి అధిక ఉత్పత్తికి పుత్సాహం వుండదనీ జనసంఘం కార్యదర్శి శ్రీ శోష్ చేసిన విమర్శపై ఆమె ఇలా అన్నారు. "సహకార సేద్యంవల్ల రైతుకున్నంత వ్యక్తిగత స్వత్వం పోతుందని చెప్పేమాట పూర్తిగా సత్యము కాదు సహకార సేద్యంవల్ల కొందరికి నష్టం కలిగినా దరవంమీద దేశానికి అది లాభదాయకము దేశంలో ప్రతి రాష్ట్రము స్వయంపోషకత్వమునకు యత్నించ జాలవు ఆంధ్రప్రదేశ్ మిగులురాష్ట్రంగా వున్నది అగత్యమైనదిగా కొన్ని తరుగు రాష్ట్రాలు వున్నాయి. దేశంలోని సంపదను ప్రజలందరూ అనుభవించి సుఖముగా వుండటమే మన లక్ష్యం"

"సహకారసేద్యం విషయమై ఆలోచించటానికి అన్నిపక్షాలవారి సమావేశాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ జోషీ చేసిన సూచనగూర్చి అడుగగా శ్రీమతి ఇందిరాగాంధీ ఇంతవరకు వారు సహకారసేద్యాన్నిగూర్చి తీవ్రంగా విమర్శిస్తున్నవారితోనీ వారు ఇట్టి సూచనను చేయడము పరిశీలించతగినదనీ అన్నారు

కాంగ్రెసునుంచి వెళ్ళిపోయినవారు తిరిగి కాంగ్రెసులోకి రావాలని శ్రీమతి గాంధీ చేసిన విజ్ఞప్తికి ఫలితం ఎల్లా వున్నదని అడుగగా ఆమె ఇల్లా చెప్పారు "నేను ఏపరిస్థితులలో ఆ విజ్ఞప్తిచేశానో కొంచెం గమనించాలి దేశంలో ప్రజలంతాకూడా దేశాభ్యుదయానికి కలిసికట్టుగా పనిచేయాలని నేను విజ్ఞప్తిచేశాను. అయితే కాంగ్రెసునుంచి విడిపోయినవారి సహకారము కూడా స్వీకరిస్తారా అనగా అవునని నేను చెప్పాను ఈ సందర్భంలో కొందరు నాకు వుత్తరాలు వ్రాశారు. వాటిని తీరికగా పరిశీలించవలసి వున్నది"

మద్రాసు రాష్ట్రంలో ఈ మధ్య ఎన్నికల్లో డి యం కె నెగ్గడం, కాంగ్రెసు బలహీనపడ్డదని తేలడం లేదా, దానికేం చెప్తారు? అన్న ప్రశ్నకు శ్రీమతి ఇందిరాగాంధీ ఇలా చెప్పారు.

"కాంగ్రెసు సంస్థ బలహీనపడ్డదంటే నేనంగీకరించజాలను కాంగ్రెసు వారు ఇంకా బాగా కృషిచేయవలసి ఉన్నదనిమాత్రం చెప్తాను."

ఆంధ్రలో ఈమధ్య బందరులో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు నెగ్గినందు కాంగ్రెసు అధ్యక్షురాలు తమ ప్రశంసను, హర్షాన్ని, తెలివారు. ఈ ఎన్నిక ఫలితం కాంగ్రెసు ప్రభుత్వ విధానాలను ప్రజలు వర్తిస్తున్నారని

(3 వ పేజీ చూడుడు)

ప్రతిభా ప్రదర్శనం

విద్యుంగా అందంగా వుండే ఈ పెట్ ప్రత్యేకంగా వుంటుంది 6 వాల్వులు, 4 బ్యాండ్లు. 25 30 మీటర్లపై బ్యాండ్ స్ప్రెడర్‌తో విశిష్టమైనదీ పెట్. పెద్ద పిక్చర్ కాబినెట్ వలెనే. మీరంగంలో చూడక మరి కలిగి వుండదగిన వాళ్ళవరిదో ఎగుడుదిగుడులను తట్టుకోడానికి ప్రత్యేకంగా తయారు చేయబడింది.

శబ్దంలో కొత్త ప్రపంచం

ఫిలిప్స్ నోవోసోనిక్ రేడియో

బి4సిఎ 672
ధర: రు 475/-లు
(అన్ని పన్నులు అదనం)

అనుమతి పొందిన ఫిలిప్స్ డీలర్

కె. రత్నాలు. సిగి ఈ సన్స్,
చౌకబజారు, కర్నూలు.

పరిచిలర్లు: 1. రిలయబుల్ ట్రేడర్స్, ఆదోని.
2 T.V శివరావు & సన్సు. డోన్.
2. గుప్త ట్రేడింగ్ కంపెనీ, నంద్యాల.

సభలు-సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి కార్యవర్గం అవసర సమావేశం మే మొదటి తేదీన విజయవాడలో జరుగుతుంది.

సి. బి. ఎం. జూనియర్ స్త్రీల సెకండరీ & ట్రెయినింగ్ స్కూలు, కాకినాడ.

రెండు యేండ్ల సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు కోర్సులో చేరుటకు దరఖాస్తులు 25-6-59 తేదీవరకు లేదా ఎస్. ఎస్. ఎల్. సి. ఫలితాలు ప్రకటించిన ఒక వారంలోగా, దాఖలుచేయగోరదమైనది. ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఎలిజిబిలిటి పొందినవారు, మెట్రిక్ పరీక్ష అయినవారు, లేక యే సబ్జక్టులోనైనా రావలసిన దానికంటె 5 మార్కులవరకు తక్కువ వచ్చినవారు, మొత్తం మీద 15 మార్కులు తక్కువ వచ్చినవారు 1-7-59 తేదీనాటికి 15 యేండ్లకు మించిన వయస్సు గలవారు దరఖాస్తుచేయవలెను.

(2) ఒక తెలుగు పండితురాలు, ఒక డ్రాయింగు ఉపాధ్యాయిని కావలెను. జీతములు లోకల్ బోర్డు స్కేలు ప్రకారం ఇవ్వబడును.

మేనేజరు & కరస్పాండెంటు,

తుపాకులు, ఇతర ఆయుధముల వేలము అమ్మకము

సిటీ పోలీసు హెడ్ క్వార్టర్సు ఆరమ్సుడంప్, పెట్లాబర్జ్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వారిచే యీక్రింద వివరించిన తుపాకులు, యితర ఆయుధములు, 1959 మే నెల 11 వ తేదీ ఉ॥ 11 నుండి సాయంత్రం 4 గంటలవరకు వేలము చేయబడును. అవసరమున్న అవి అన్నియు విక్రయమయ్యేవరకు కూడా వేలము జరుపబడును.

1. DBBL తుపాకులు 16 బోర్... 846 (డెకోస్ట వేకియా తయారు)

2. రైఫిల్సు - అనేక రకాల బోర్ గలవి.. 555 (అనేక కంపెనీలు తయారు చేసినవి - DB అండ్ SB) 3 ML. తుపాకులు (సాదా). 205 (లోకల్ తయారు) 4. ML. తుపాకులు (మేలు రకం).. 1707 (లోకల్ తయారు) 5. ఇతర ఆయుధములు - ఖడ్గములు, సైబాన్ వగైరాలు అనేకరకములు (6) తుపాకుల భాగములు వగైరాలు. 1,8 అయిటంలకు వేలంపాటలు అప్ సెట్ ధరలు నుండి ప్రారంభింపవలెను. ఇతర ఆయుధములకు అప్ సెట్ ధరలు లేవు పైతుపాకుల ప్రస్తుత స్థితినిబట్టి 16 బోరు DBBL తుపాకుల అప్ సెట్ విలువలు తుపాకి 1 కి రు. 800, రు. 200 గాను, నెం 3 అయిటములోని ML తుపాకులకు 1 టికి రు. 3, రు 1-50 నకు వేలుగాను, నిర్ణయింపబడిన విఆర్ మ్సు ఆర్టు క్రింద లైసెన్సు కావలసిన ఆయుధములకు క్రమమైన లైసెన్సు గలవారికే విక్రయింపబడును. డీలర్లు వారు కొనదగిన ఆయుధములకు తగిన అధికారం చూపవలెను. అనగా వారి ప్రస్తుత స్టాకు, తాముకొనదగిన స్టాకుకు సంబంధించిన అధికార్లనుండి పొందిన సర్టిఫికేట్లు దాఖలుచేయవలెను.

విజయము పొందిన పాటదారు పాట ముగియగానే పాట విలువలో 25% వెంటనే డిపాజిట్టుగా చెల్లించి, మిగతా మొత్తమును వేలం తేదీ నుండి ఒక నెల రోజులలోగా చెల్లించి ఆయుధములను స్వాధీనము చేసికోవలెను. అట్లు ఒక నెలలోగా అతను సొమ్ము పూర్తిగా చెల్లించనంతట, ప్రథమ ధరావత్తు ప్రభుత్వము భుక్తపర్చుకొని, ప్రభుత్వానికి యేమైన రెండవదఫా వేయు వేలములో నష్టమువచ్చిన అనగా మరచటి వేలములో ఆయుధములు తక్కువ వెలకు అమ్ముడు పోయినయెడల, మొదటి వేలం పాటదారు మొదటి పాటమొత్తమునకు రెండవపాట మొత్తమునకు తగ్గిన విలువకు చెల్లించవలసియుండును.

హైదరాబాదు పోలీసు కమిషనరు బాధ్యు, యే కారణము తెలుపకయే యీ ఆయుధములు అన్నియు గాని, యే ఒక్కటినిగా లేదా యితర ఆయుధములనుగాని, హెచ్చు పాటదారునకుగాని యితర పాటదార్లకుగాని అమ్మక నిల్పివేయవచ్చును.

ఎం. అబ్దుల్లాఖాన్, ఐపిఎస్.
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు,
హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్.

దక్షిణ రైల్వే

నోటీసు నెం. 10.

డివిజనల్ సూపరింటెండెంటు, దక్షిణరైల్వే. విజయవాడవారిచే, యీ క్రింద తెలిపిన పనులకు 11-5-59 తేదీ మధ్యాహ్నం 12 గంటలవరకు సీలు చేసిన టెండర్లను అంగుకోబడును.

వరుస నెం.	పని పేరు	పని సుమారు విలువ	చెల్లించవలసిన బయానా సొమ్ము
1.	తాడేపల్లి స్టేషన్ యార్డులో ట్రాన్సిప్ మెంటు షెడ్డువద్ద గల రైల్వే లైన్ జంట 1½" నుండి 2" (బ్రూగ్రైట్) రాతికంకర నష్టయి చేయుటకు, బలాస్ట్ ట్రెయిన్ జంట విజయవాడ స్టేషన్ యార్డుకు రవాణాచేయుట. మొత్తం : 5 లక్షల ఘ॥ అ॥	రు. 1,97,000	రు. 5,910

1. టెండర్లు విక్రయించుటకు ఆఖరు తేది 6-5-59 మ॥ 3 గం॥ లు.
2. చీఫ్ క్యాషియర్, మద్రాసు, లేక డివిజనల్ పే మాస్టర్, విజయవాడ వారిచే బయానా సొమ్ము అంగీకరించుటకు ఆఖరు తేది 9-5-59 మ॥ 12
3. చీఫ్ క్యాషియర్ మద్రాసు, లేక డివిజనల్ పే మాస్టర్, విజయవాడ, లేక దక్షిణరైల్వే మీది యే స్టేషన్ మాస్టరుగాని, టెండరు ఫారములు పెట్టు ఖరీదు క్రింద రు. 10/- కార్లించి పొందిన రసీదు దాఖలుచేసి, డివిజనల్ సూపరింటెండెంటు (పర్చు-స) విజయవాడవారినుండి పొందవచ్చును.
4. ఏ నోటీలోగాని టెండరు ఫారములకు చెల్లించిన సొమ్ము తిరుగుబాటు కాపోలసిన ఇతర వివరములు, డివిజనల్ సూపరింటెండెంటు (పర్చు-స) విజయవాడవారి ఆఫీసుకు దరఖాస్తుచేసి పొందవచ్చును.

మాజీ జాగీర్దార్లు రిక్షావాలాలు!

జాగీర్దార్ల దుస్థితి గురించి శ్రీ బసీత్ వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 23: ఖమ్మంలో రాజకీయ మహాసభలను ప్రారంభించుటకు వచ్చినప్పుడు కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని తమ కష్టాలను చెప్పుకోదలచినట్లు జూనియర్ జాగీర్దార్ల మండలి సభ్యుడు శ్రీ బసీత్ అలీఖాన్ పత్రికావిలేఖరులతో చెప్పారు.

ఆ తరువాత ప్రధానమంత్రిని కలుసుకునేందుకు ఒక రాయబారవర్గం ఢిల్లీ కూడా వెడతారు.

పూర్వపు హైదరాబాదు రాష్ట్రమునకు చెందిన ఛోటాజాగీర్దారు 80 వేల మంది వున్నారు. వీరికి దినంగడవటమే గండంగావుంది.

కమ్యూటేషన్ కాలం అయిపోగానే పరిహారం చెల్లింపు నిలిపివేస్తే ఈ ఛోటాజాగీర్దార్లు మలమల మాడిపోవలసిందేనని శ్రీ బసీత్ చెప్పారు.

కొంతమంది జాగీర్దార్లు నగరంలో సైకిలు రిక్షాలు లాక్కుంటున్నారని కూడా శ్రీ బసీత్ తెలియజేశారు.

పరిహారం చెల్లింపు వచ్చేసంవత్సరంతో నిలిచిపోతుంది. 1949 లో జాగీర్లను రద్దుచేసినప్పుడు పరిహారం రు. 75 లు మొదలు కొన్ని అణాలవరకు నిర్ణయించారు. దీనిని నెలవారీగా చెల్లిస్తామన్నారు.

నిరాశ్రయులైన జాగీర్దార్లకు సహాయంచేసే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం వెంటనే కొలను ముఖ్యమైన పనులు చేయవలసివుంటుందని బసీత్ కోరారు. (1) జాగీర్దార్లకు స్వంతసాగుకు పట్టా భూములు ఇప్పించాలి. (2) జాగీర్దార్ల కాలేజీ భవనాలను ప్రభుత్వం తిరిగి వారికి ఇప్పించివేయాలి (3) కమ్యూనిస్టు అల్లరులరోజులలో జాగీర్దార్ల దగ్గర వసూలుచేసిన రు. 40 లక్షలను వాపసు ఇప్పించాలి (4) పరిహారంనుంచి పరిపాలన మొదలైన ఖర్చులక్రింద 60% గాక 25% మాత్రమే వసూలుచేయాలి.

పశువ్యాధి నిర్మూలన పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 23. పశువులలో పారుడు వ్యాధి నిర్మూలన పథకం ప్రస్తుతం అమలుజరుగుతున్న ప్రాంతంలో అనగా శ్రీకాకుళం విశాఖపట్నం, ఏజన్సీ, మండలం, తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా, ఖమ్మం, వరంగల్ జిల్లాలలో 1959 మార్చి నెలాఖరికి పూర్తి అయింది. ఈ నెలలో యీ పథకాన్ని అమలు జరుపుతున్న సిబ్బంది. 199,135 పశువులకు నూది మందు ఇచ్చారు. దీనితో యీ వ్యాధిరాకుండా మొత్తం 53,51,113 పశువులకు రక్షణ సమకూర్చబడింది. ఈ ప్రాంతంలో వున్న పశువులపాలు 62 లక్షలు.

1959 ఏప్రిల్ మొదటి వారంలో యీ పథకం మొదట ఆదిలాబాదు, కరీంనగరం జిల్లాలో ప్రవేశపెట్టబడుతుంది. మిగిలిన మెదక్, నిజామాబాదు, హైదరాబాదు జిల్లాలోకూడా ఆ జిల్లాలతోపాటు పని జరుపబడుతుంది. ఆ జిల్లాలుకూడా పూర్తయిన నాడు రాష్ట్రంలో రిండర్ పెస్టు పెడద తప్పుతుంది ప్రత్యేక జట్టులు అప్పుడే ఆదిలాబాదు, కరీంనగరం జిల్లాలకు తరలినవి.

హాల్ డేన్‌కు సన్మానం

హైదరాబాదు, ఏప్రిల్ 25: ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ కలకత్తా డైరెక్టరు శ్రీ జె. బి. యస్. హాల్ డేన్‌కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాదుశాఖ 26 వ తేదీ సా॥ 4-45 లకు సుల్తాన్‌బజార్‌లోని ఐ. ఎం. ఎ. హాల్లో సన్మానిస్తున్నారు.

స్థానికుల సాయంతో ఆస్పత్రి అభివృద్ధి

ఉపరాష్ట్రపతి అధ్వర్యాన నూతనభవన ప్రవేశోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఉపరాష్ట్రపతి డాక్టరు యస్. రాధాకృష్ణన్ ఇవాళ ఇక్కడి ఇర్విన్ ఆస్పత్రిలో ప్రసూతి నూతన భవన ప్రవేశోత్సవం జరిపారు ఇందులో 137 పడకలు వున్నాయి.

ఈ భవన నిర్మాణానికి 12.52 లక్షలు ఖర్చుఅయింది. ఈ మొత్తం స్థానికులు విరాళాలతో లభించింది. షేర్ సింగ్ అనే ఆయన 7 లక్షలు ఇచ్చినందున భవనానికి ఆయనపేరు పెట్టారు.

ధనాఢ్యులు ప్రజోపయోగ సంస్థలకు ఇట్లా విరాళాలు ఇవ్వటం చాలా మంచిదనీ, అవసరమనీ ఉపరాష్ట్రపతి అన్నారు.

సుప్రీం కోర్టుకు వేసంగి సెల్వులు

మే 25 నుంచి ఆగస్టు 3 దాకా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: మే 25 నుంచి ఆగష్టు 3 దాకా సుప్రీంకోర్టుకు వేసంగి సెలవులు ఈ కాలంలో కోర్టును మూసి వేస్తారు.

అయితే అవసరమైన కేసులను విచారించేందుకు న్యా॥ శ్రీ కే సుబ్బారావు, న్యా॥ శ్రీ కే. ఎన్. వాంఛూలను భారత ప్రధాన న్యాయమూర్తి పెకేషన్ న్యాయమూర్తులుగా నియమించారు.

న్యా॥ శ్రీ ఏ. కే సర్కార్, న్యా॥ శ్రీ సుబ్బారావు, న్యా॥ శ్రీ కే ఎన్. వాంఛూలతో ప్రధాన న్యాయమూర్తి విభాగ ధర్మాసనాన్ని కూడా ఏర్పాటు చేశారు

ఈ ధర్మాసనం జూన్ 23 నుంచి 26 దాకా అత్యవసరమైన కేసులను పరిశీలన చేస్తుంది.

చిలకలపూడి వెంకటేశ్వర శర్మ సభ్యత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 విజయవాడ వాస్తవ్యులు శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మ ఫిబ్రవరి 24 నుంచి మరో సంవత్సరంపాటు దక్షిణప్రాంత గ్రాంథ మాధుర్య పరిశీలకసంఘంలో సభ్యులుగా నియుక్తులైనారు.

మద్రాసులో చేనేత పారిశ్రామికుల సదస్సు

నిడుబ్రోలు, ఏప్రిల్ 23 ఉదక మండలములో మే నెల రెండవవారములో జరుగగలదనుకొన్న మద్రాస్, ఆంధ్ర, మైసూరు, కేరళ, ఒరిస్సా రాష్ట్రాల చేనేత పారిశ్రామిక సదస్సు జూన్ మొదటివారములో మద్రాసులో జరుగుతుందని శ్రీ ప్రగడ కోటయ్య నేడిన్పాట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. శ్రీ కోటయ్య గారంగా యీలా చెప్పారు.

"ఇంతకుముం దెన్నడూ యిట్టి సదస్సు జరిగియుండలేదు. ఈ సదస్సుకు ఆయారాష్ట్రాల పరిశ్రమల మంత్రులు, సహకార సంఘాల రిజిస్ట్రారులు, చేనేత పరిశ్రమ డైరెక్టర్లు, చేనేత పారిశ్రామికుల ప్రతినిధులు హాజరుకానుండటంవల్ల యిందులో జరిగే నిర్ణయాలకు ప్రత్యేక ప్రాధాన్యం వుండితీరుతుంది. ముఖ్యంగా చేనేత పరిశ్రమ శాశ్వతరక్షణకు భారత ప్రభుత్వం అనుసరించదగు విధానాన్ని రూపొందించవలసి వుంది."

"1953 నుండి 'నెస్సునిధి' పేరులో చేనేత సహకార సంఘాలకు జరుగుచున్న సహాయమువల్ల, ఆ సహకార సంఘాలలో పనిచేస్తున్న కొద్దిమంది చేనేత పారిశ్రామికులకు తాత్కాలిక సహాయం జరగడంతప్ప చేనేత పరిశ్రమకు మొత్తంగా జరుగుచున్న సహాయం లేదు.

అంతేకాదు చేనేత పరిశ్రమకు గట్టం కలిగేవిధంగా గత రెండు, మూడు సంవత్సరాలలోను ముఖ్యంగా మిల్లులకు ప్రభుత్వం లోడ్వదుతూవుంది. ఈ పరిస్థితులలో భారత ప్రభుత్వం అనుసరించదగు వస్త్రపరిశ్రమ విధానమును నూచించడమే యీ సదస్సు ప్రధాన లక్ష్యంగావుండాలి."

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం

మద్రాసు, ఏప్రిల్ 25: శ్రీ తిరుమురుగ కృపానందవారు శ్రీరామనవమి పుల్సవాల సందర్భమున కిర్కాపర మెట్టవీధి (వన్ టౌన్)లోని కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో 27 లోగా జాటరాయుపుస్తకం గూర్చి పురాణం చెపుతారు.

హైదరాబాదులో కార్మిక కేంద్రం

ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 24 కార్మిక శాసనాలనుగురించి కార్మికులకు తెలియజెప్పే నిమిత్తం కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖవారు ఏర్పాటు చేస్తున్న కార్మికుల కేంద్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ప్రారంభించారు.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం ఈ కేంద్రంలో 25 మంది కార్మికులకు శిక్షణ ఇస్తారు మూడు నెలలపాటు శిక్షణ తరగతులు జరుగుతాయి. అతరువాత వీరు కార్మిక అధ్యయన బృందాలను ఏర్పాటుచేసి తాము నేర్చుకున్న విషయాలను వారికి తెలియజేస్తూ వుంటారని కార్మిక కమిషనర్ శ్రీ ప్రభాకరరావు చెప్పారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భంలో మాట్లాడుతూ కార్మికులలో పనిశ్రద్ధను గురించిన అవబోధన కలగాలన్నారు. పనివారిలో పనిగంటలలో కూడా మనోవాక్కాయ కర్మలా శ్రద్ధగా పని చేసే తక్కువగా వుంటారని ఆయన అభిప్రాయ పడుతున్నారు.

కార్మిక కేంద్రం జయప్రదం కావాలని శ్రీ సి. రాజగోపాలాచారి సందేశం పంపారు. అందులో ఇల్లా వుంది.

ఈ కేంద్రంలో కార్మికులకు కార్మిక శాసనములుగురించే గాక వారి మనస్సులకు ఉత్తేజాన్ని జ్ఞానాన్ని, బాధ్యతలను, దైవభక్తిని అబ్బేటట్లు కూడా ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. ఇందులో ఏదిలేకపోయినా సత్ప్రవర్తన కలుగగు. ధర్మాన్ని ఎవరూ మరచిపోకూడదు."

భారతప్రభుత్వ కార్మిక విద్యాశిక్షణ విభాగోద్యోగి శ్రీ పి. ఎస్. ఈశ్వరన్ వందన సమర్పణం చేశారు

రాజ్‌భవనం వార్తలు

హైదరాబాదు, ఏప్రిల్ 25. గవర్నరు భీమసేన్ సాచార్ నిన్న రాజభవనంలో ఇరిగేషన్ స్పెషలు ఛీఫ్ ఇంజనీరు శ్రీయుత్ వెంకటకృష్ణయ్యర్‌ను కలుసుకున్నారు.

గవర్నరు నల్గొండజిల్లా పోచంపల్లి దర్శించారు.

మేజరు యువరాజ్ యశోధన్ సింగ్ గౌరవార్థం విందు జరిగింది విందుకు విరువచ్చారు. శ్రీ మలిక్ షాజహాన్. శ్రీమతి జహాన్ శ్రీ డి. ఆర్. మాల్‌హోత్రా శ్రీమతి మాల్‌హోత్రా, శ్రీ సి. కె. రెడ్డి, శ్రీమతి రెడ్డి, సాదత్ జా రాకుమారుడు, శ్రీ జి. బి. ఎస్. నయార్ బ్రిగేడియర్ శ్రీ జి. ఎస్. బాల్, శ్రీ డి. గోపాల్ రావు, కాప్టెన్ కృష్ణా, శ్రీమతికృష్ణా.

* * *

హైదరాబాదు, ఏప్రిల్ 23: గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ నిన్న రాజభవనంలో ఈ క్రిందివారిని కలుసుకున్నారు. సింగరేణిఅపరేటీవ్‌డైరెక్టరు శ్రీ టి. యన్. జగత్యాని, అడిషనల్ డెవలప్‌మెంటు కమిషనర్ శ్రీ సి. నరసింహ్వం, శ్రీ వి బి. రాజు, డాక్టరు ఇ. వి శాస్త్రి, శ్రీ కె. ఎస్. గణపతి (కలకత్తా అల్యూమినియంకంపెనీ సేల్సు ఇంజనీరు.)

పబ్లిక్ గార్డెన్సులోని అజంతా మంటపంవద్ద గవర్నరు చిల్డ్రన్సు ఆర్టు ఫెస్టివల్‌ను ప్రారంభించారు.

* * *

హైదరాబాదు, ఏప్రిల్ 24: గవర్నరు శ్రీ భీమసేన్ సాచార్ నిన్న బర్కత్ పురానెళ్ళి కేరళ గవర్నరు డాక్టరు రామకృష్ణారావును చూచి వచ్చారు.

రివిన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె. ఉన్నితన్ గవర్నరును కలుసుకున్నారు.

రాజ్ భవనంలో జరిగిన యుద్ధానంతర పునర్నిర్మాణ నిధి సమావేశానికి గవర్నరు అధ్యక్షతవహించారు.

రివిన్యూ కార్యదర్శి శ్రీ రాంలాల్ ఇంటికి వెళ్ళారు.

ఓటర్లజాబితాల సవరణ

హైదరాబాదు, ఏప్రిల్ 20: 1950 ప్రజాప్రాతినిధ్యపు చట్టంలో ఇటీవల సవరించబడిన నిబంధనల ప్రకారం, ఫారం4లో క్లయిముల సమోగు, పేర్లను ప్రత్యేకంగా చేర్చుకోవడానికి దరఖాస్తులు పెట్టడం, ఫారం 5 లో చేర్చబడినవాటికి అభ్యంతరాలు తెలుపడం లేదా వాటిలో నుంచి ఎవరైనా ఇతర వ్యక్తుల పేర్లను తొలగించడానికి దరఖాస్తులు పెట్టడం వంటి సందర్భాలలో ఎవరైనా వ్యక్తులు చేసే అసత్యప్రకటనలు శిక్షార్హమైన నేరం క్రిందికి రాగలవు. కాబట్టి ఈ చట్టపు 31 వ విభాగం ప్రకారం ఎవరైనా వ్యక్తి ఒక అసత్యప్రకటనకు లిఖితపూర్వకంగా ఆ ప్రకటన అసత్యమైనదే, యదార్థం కానిది అని తెలిసినప్పటికి కూడా చేసినట్లయితే అతడికి ఒక సంవత్సరంపాటు జైలు శిక్ష కానీ లేక జరీమానా కానీ లేదా రెండూ కానీ విధింపబడగలవు. కనుక ఓటర్లపట్టికలలో పేర్లను చేర్చే తీసివేసే సందర్భంలో చేయు ప్రకటనల విషయంలో చాలా జాగ్రత్త వహించవలసినదిగా ప్రజలను కోరడమవుతున్నది.

మహబూబ్‌నగరం జిల్లాలో గృహవసతుల కార్యక్రమం

జిల్లా అభివృద్ధిసంఘంలో తీవ్ర చర్చ: వెంటనే పని ప్రారంభించడానికి నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 24: ఇటీవల జరిగిన మహబూబ్ నగరం జిల్లా ప్రణాళికాభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ కలెక్టరు శ్రీ బి. వెంకటరత్నం జిల్లాలో చిన్న మొత్తాల పొదుపు విరాళాలు 1958-59 లో 17 లక్షల 11 వేల పదిరూపాయలు వసూలైనట్లు తెలియజేశారు. ఈ జిల్లాలో రు 20 లక్షల రూపాయలు ఈ పొదుపుమొత్తం క్రింద వసూలు కావాలని ప్రభుత్వం నిర్ణయించింది.

జిల్లాలో స్థానిక అభివృద్ధి పనులను నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం రు 1 లక్ష 14 వేల 481 లు మంజూరు చేసిందనీ కొబట్టి 1959-60 లో బావుల త్రవ్వకం పనిని ప్రారంభం చేయవచ్చునని ఆయన అన్నారు

జిల్లా ప్రణాళికా సంఘానికి ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటుచేయటం మంచిదని సూచించారు.

బ్లాకు ప్రాంతాలలో జరిగిన అభివృద్ధినిగురించి నివేదికను ఈ సభలో చదివారు. గ్రామాలలో గృహవసతులు గురించి తీవ్రమైన చర్చ జరిగింది. ఆ తరువాత ఈ కార్యక్రమాన్ని గురించి శ్రద్ధవహించి పనిచేసేందుకు మూడు ఉప బృందాలను నియమించారు ఈ పనిని వెంటనే ప్రారంభించాలనికూడా నిర్ణయించారు

పెదపెంకిలో నివేశన స్థలాల పంపిణీ

హైదరాబాదు, ఏప్రిల్ 20:— శ్రీకాకుళం జిల్లా పెదపెంకి గ్రామంలో 105 కుటుంబాలకు గృహనిర్మాణ నిమిత్తం నివేశన స్థలాలకు పట్టాలను మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు పంపిణీ చేశారు. మొత్తం 149 కుటుంబాలకుగాను రు 27500 లకు 7.15 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఇంకా 44 కుటుంబాలకు స్థలాలివ్వాల్సి వుంది.

మంత్రి మాట్లాడుతూ హరిజన అభ్యున్నతికి ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు శ్రీ పి. రామస్వామి నాయుడు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు లుకలాపు లక్ష్మణదాసు, ప్రభృతు లుపన్యసించారు.

ఆహారకల్తీ నిరోధక చట్టం

మద్రాసు, ఏప్రిల్ 25 ఆహారకల్తీ నిరోధక చట్టంక్రింద ఏప్రిల్ 11 తో అంతమైన 15 రోజులో దాఖలైన 37 కేసులను పరిష్కరించి నేరస్థులందరికీ కలిపి మొత్తం రు 1720 లు జుల్మానా విధించారు. పొలక లీసేరానికి ఇందులో 33 మందికి రు 1480 లు జుల్మానా పడింది.

ధాన్యసేకరణకు ప్రత్యేకోద్యోగి

ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 24: రాష్ట్రంలోని మిగులు జిల్లాలనుండి పట్టణాలు, కొరతి ప్రాంతాలలో ధరలను అదుపులో వుంచే నిమిత్తం ప్రభుత్వానికి కొనవలసిన బియ్యాన్ని సేకరించటానికి డిప్యూటీ కలెక్టరు హోదాలో ఒక ప్రత్యేకోద్యోగిని, సేకరణకు ఒక బియ్యం కొనుగోలు తహశీల్దారుని నియమించాలని ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గం నిశ్చయించారు.

మంత్రివర్గం ఇవ్వాళ సమావేశమై బియ్యం సేకరణకు అనుసరించ వలసిన పద్ధతులను చర్చించారు.

మిల్లర్లనుండి ప్రభుత్వం మొదటి 50 వేల టన్నుల బియ్యాన్ని సేకరిస్తారనీ, ఆ సరకును అవసరమున్న చోట సహకారాల ద్వారా పంపిణీ చేస్తారనీ వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి చెప్పారు

రాజధానిలో బియ్యం పంపిణీ గురించి చర్చించే నిమిత్తం మే 13 వ తేదీన సహకారవాదుల సమావేశం జరుగుతుందని కూడా ఆయన అన్నారు.

సిర్పూరు కార్మికుల ఆందోళన

ఇరిగేషన్‌మంత్రి కృషి ఫలితంగా విరమణ

హైదరాబాదు, ఏప్రిల్ 25: సిర్పూరు కాగితముల మిల్లు కార్మికులు 25 రోజులనుండి చేస్తున్న ఆందోళనను నిన్నటినుండి విరమించారు. పట్టణం ఇప్పుడు ప్రశాంతంగా వుంది.

నీటిపారుదలమంత్రి శ్రీ జె. వి. నరసింగరావుగారు స్వయంగా శ్రద్ధ తీసుకొని యజమానులు కార్మికుల తగాదా పరిష్కారానికి పనిచేశారు. వారి కృషి ఫలితంగా కార్మికులు ఆందోళనను విరమించుకున్నారు.

తెనాలి, ఏప్రిల్ 22. వెలనాడు ఆగమప్రవేశిక పరీక్షలువిజయవాడ సమీపాన గల సీతానగరంలో మే 20 నుంచి 22 వరకు జరుగుతాయి. అర్హత అభ్యర్థులు తమ దరఖాస్తులు మే 10 లోగా శ్రీ శంకరమంచి ఆనందరావుపేర, సీతానగరం, చిరుతనామాకు పంపాలి.

ఆకాశవాణి

మంగళవారం, ఏప్రిల్ 28

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-0 తెలుగులో వార్తలు 7-15 (విజయవాడ నుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో 8-30 హిందూస్థానీ సంగీతపాఠం.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 హిందూస్థానీ గాత్ర సంగీతము 1-0 కార్మికుల కార్యక్రమము 1-30 కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి 1-50 తెలుగులో వార్తలు 2-0 వయోలిన్ నిలయ విద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బి వలె.

సా॥ 6-0 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయవార్తలు 6-15 కన్నడమున కార్యక్రమము 7-0 తెలుగులోవార్తలు 7-15 మరాటీలో కార్యక్రమము 7-30 (విజయవాడనుండి రిలే) 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ) 7-50 వార్తా సమీక్షు(ఉర్దూ) 8-0 శ్రోతలు కోరినపాటలు 8-30 కె. ఎస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి 9-0 ఆంగ్లమున వా. 9-15 ఉర్దూలోవార్తలు 9-30 పద్య నాటిక (ఉర్దూ) 10-0 హిందూస్థానీ గాత్ర సంగీతము 10-30 ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె.
మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 వయోలిన్: నిలయ విద్వాంసుడు.

(60.14 మీటర్లు)

సా॥ 6-0 ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 తె.వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ వలె (విజయవాడనుండి రిలే) 8-15 ఎ వలె 9-15 వేణువు నిలయవిద్వాంసుడు 9-30 ఎ వలె 10-30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7 తె. వా; 7-15 బెజవాడ వినాయకరావుచౌదరి 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా; 8-15 హిం. వా.

మ॥ 12-30 టి. ఎస్. ఎస్. రమా మోహినీబాయ్ గాత్రం 1 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండిరిలే) 1-30 డి.వి. పలూస్కర్ 1-50 తె.వా.

సా॥ 6. స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమ 7-30 సాహిత్యసందిని 7-45 అశ్వత్థామ సంస్కృత నాటిక 8-15 టి. ఎస్. ఎస్. రమామోహినీబాయ్ గాత్రం 8-30 శ్రోతలు కోరిన సినిమాపాటలు 9. ఆం. వా; 9-15 తిల్లాన ఓలేటి వెంకటేశ్వర్లు 9-30 ఎ ఐ ఆర్ వాద్య బృందం 10. బెజవాడ వినాయకరావు చౌదరి 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుది పాడెల్ గళ్ 7-10 నేటికార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తమిళమున వార్తలు 7-30 ఆర్. కె. శ్రీరాములు: వయోలిన్ 8 మధురగీతం.

మ॥ 1 తుది ప్పాడెల్ గళ్ 1-15 వాద్యగోష్ఠి 1-30 గానమంజరి 1-40 హిందీలో వార్తలు 1-50 గీతమంజరి 2 తమిళమున వార్తలు.

సా॥ 5-30 కె. లక్ష్మణన్ 6-05 ప్రాంతీయ వార్తలు (తమిళము) 6-15 (తిరుచ్చినుండి రిలే) 7-15 తమిళమున వార్తలు 7-30 చిత్రగానం 7-45 (తిరుచ్చినుండిరిలే) 9 సంగీతమాల 9-15 హిందీపాఠము (తెలుగు) 9-30 తిరుచ్చి వలె 9-50 తమిళ ప్రసంగం 10 సంగీతామృతం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్-బి

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7 తె. వా. 7-15 సంగీతమంజరి 7-30 ఎ వలె 8 ఆం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 1 ఎ వలె 1-30 అం. వా. 1-40 గీతమంజరి 1-50 తె. వా. 2 లలితసంగీతం.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6-5 ఎ వలె 6-15 వి. బి. శారద వి. వి. సీత 7 తె. వా. 7-15 వేణువు, క్లారినెట్ నిలయవిద్వాంసులు 7-30 ప్రసంగము (తమిళం) 7-45 ఎ వలె 9 ఆం. వా. 9-15 నాటిక (తమిళం) 9-30 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం (విజయవాడనుండి రిలే) 10 ఎ వలె 10-30 ప్రసారసమాప్తి.

క్రీడ

సేవా సహకార సంఘాల నిర్మాణం

(1 వ పేజీ తరువాయి)

వ్యవసాయం జరిపించటం అవసరమైనది. గిట్టుబాటు కాని భూమి ఖండాలవల్ల దేశం ఇదివరకే చాలా నష్టపడింది. ఇంకా నష్టపడుతుంది. రైతులు తమవద్దనున్న సంపద నంతటినీ వినియోగించి ఉమ్మడిగా వ్యవసాయం చేయడంలో తప్పేమీలేదు. అటువంటి కృషివల్ల ఫలితం ఎక్కువ ఉంటుంది పని లేకుండా అవుతుంది. పంటిణీలు జరిగిన చిన్న చిన్న భూమి ఖండాలుకల రైతులకు విడి విడిగా సహాయపడడంకంటే అటువంటి రైతుల సంఘాలకు పరపతి సౌకర్యాలవంటి సహాయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం సులభం అవుతుంది కూడా. సహకార సంఘాల విషయంలో గానీ సేవాసహకార సంఘాల విషయంలో గాని బలవంతము నేమీ జరగదని ప్రధాని శ్రీ నెహ్రూ, అఖిల భారత కాంగ్రెసు పదే పదే స్పష్టం చేయడం జరిగింది. అయినా నిరాధారంగా, ప్రజా స్వామ్యానికి స్వస్తి చెప్పుతున్నారని కాంగ్రెసును ప్రతిపక్షాలవారు దుమ్మెత్తి పోస్తున్నారు."

లక్ష్యం లేదనడం పొరపాటు

"స్వరాజ్యం రావడంతో స్పష్టమైన లక్ష్యమేమీ కాంగ్రెసుకు లేనేలేదని అనడం పొరపాటు. సోషలిస్టు సమాజ వ్యవస్థను రూపొందించాలనే విశేష ఆదర్శాన్ని కాంగ్రెసు చేపట్టింది. ప్రజాస్వామిక సోషలిజం తప్పితే స్వాతంత్ర్యానికి నిజమైన అర్థం కలిపించి, స్వాతంత్ర్యం ఫలితాలను సామాన్య ప్రజలకు అందించే మార్గం ఇంకొకటేమీ లేదు. ప్రజాస్వామ్యం ద్వారా సోషలిజం రూపొందించడానికి భారతదేశం ఒక్కటే సాహసయత్నం చేస్తోంది. ఇది చాలా కంటకావృతమైన మార్గం. అయినా ముందుకు పోవాలని కృతనిశ్చయులమైనాము."

ప్రతిపక్ష పక్షాల సంగతిని ప్రస్తావించి ఇప్పుడు అధికారంలోవున్న పార్టీ నుంచి అధికారం హస్తగతం చేసుకొని పరిపాలన నిర్వహించగలిగినంత సంఖ్యా బలంకల ప్రతిపక్షం ఏదైనా ఉన్నదా అనే సందేహం కలుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "అధికారం నిర్వహించగల బలం ఒక్క కాంగ్రెసుకు మాత్రమే కలదని బరదరు ఉపఎన్నికవల్ల విదితమైనది. జనసంఘం నుంచి కమ్యూనిస్టు పార్టీదాకా ప్రతిపక్షాలన్నీ వింత కూటమిగా ఏర్పడినా కాంగ్రెసు గెలిచింది."

కాంగ్రెసు సంస్థనూ, ప్రభుత్వాన్నీ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలనూ ఈ సభలకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ సభ్యులందరూ జాగ్రత్తగా ఆలోచించాలి. మీరు ఇక్కడ జరిపే నిర్ణయాలవల్ల ప్రజల అభ్యున్నతికి దోహదమిచ్చే విధానాలను కాంగ్రెసు ప్రభుత్వం రూపొందించ గలుగుతుందని ఆశిస్తున్నాను."

భయం అనవసరం

సహకార ఉమ్మడి వ్యవసాయ విధానం అమలులోకి వచ్చిన తరువాతకూడా భూములపై వ్యక్తుల యాజమాన్యం హక్కులు పోవనీ, ఈ సందర్భంలో భయం అనవసరమనీ అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు వివరించారు. ప్రదేశ్ కాంగ్రెసు అంతకుముందు ఆమోదించిన సేవా సహకార సంఘాల తీర్మానానికి సంబంధించిన వివరణపై ప్రసంగిస్తూ శ్రీ సత్యనారాయణరాజు ఇట్లా చెప్పారు: "గరిష్ఠ ప్రమాణాలకు మించిన భూములను మాత్రమే తీసుకొని భూములులేని పేదలకు పంపిణీ చేస్తారు."

"రష్యా చైనాలలోని ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలకూ మనం ఏర్పాటు చేయబోయే సహకార వ్యవసాయ సంఘాలకూ పోలికేమీ లేదు. మన సహకార వ్యవసాయ సంఘాలఏర్పాటు సందర్భంలో ఒత్తిడి, దౌర్జన్యం అనే వాటిని వినియోగించనే వినియోగించరు. స్వచ్ఛందంగా సహకార వ్యవసాయ సంఘాలు ఏర్పాటవుతాయి."

"ముమ్ముందు అమలులోకి రాబోయే ఉమ్మడి వ్యవసాయ విధానం వేరూ సేవాసహకార సంఘాలు వేరూనని భావించరాదు. మొత్తం పథకంలో సేవా సహకార సంఘాలు ఒక భాగం. దానిని గురించి కాంగ్రెసు కార్యకర్తలు పొరపాటు పడరాదు. ఇకనుక సరిగ్గా అవగాహన అయి అమలులోకివస్తే ఇకముందు దీనిని గురించి అనవసర అపోహలు, సంఘర్షణ రావు."

"భారత దేశంలో సేవాసహకార సంఘాల స్వభావ స్వరూపాల సంగతి మొట్టమొదట ఆలోచించినది ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంస్థయే."

మిగతా దేశానికి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మార్గదర్శకమైనదని శ్రీ సత్యనారాయణరాజు ప్రశంసించారు.

త్వరలోనే శాసనం

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు జరపాలంటే ప్రజలలో బ్రహ్మాండమైన ఉత్సాహం నింపవలసిన అవసరమని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు. సుశిక్షితులై, అవసరమైన సర్దుబాటు పొందిన కార్యకర్తలు మాత్రమే సమర్థవంతంగా, విశేషమంతంగా ఈపని చెయ్యగలరన్నారు. అభివృద్ధి కేంద్రాల స్థాయిలోనూ ఇతర ప్రాంతాలలోనూ సేవా సహకార సంఘాలను ఏర్పాటు చెయ్యడానికి అవసరమైన శాసనం త్వరలో వస్తుందని ఆర్థికమంత్రి వెల్లడించారు. అయితే కేవలం శాసనం మీదా ఉద్యోగులమీదా ఆధారపడినంత మాత్రాన లక్ష్యం నెరవేరదన్నారు.

శ్రీయుతులు కొలిపాక కృష్ణారావు, పాగా పుల్లారెడ్డి, అప్పారావుగారలు కూడా ప్రసంగించారు.

పార్టీ వ్యవహారాలు

కాంగ్రెసు సంస్థ వ్యవహారాలను గురించి విషయనిర్ణయ సభలో నిన్న సాధారణచర్చ జరిగింది. జిల్లా ఉద్యోగుల ద్వారా ప్రభుత్వ ఉత్తరువులు అమలుజరిపడానికి ఇతర రాజకీయ పక్షాలు అవరోధాలు కలిపిస్తున్నవని విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, శాసనసభ్యుడు రాజాసాగి సూర్యనారాయణ రాజు అన్నారు. "లైజాన్" సంఘాలు ఏర్పింగాగా ఉపయోగపడుతున్నవో తెలియడం లేదన్నారు. ఈ విషయాన్ని పరిశీలించడంఅవసరమన్నారు.

కాంగ్రెసు తరఫున చాలాసాహిత్యం ప్రచురిస్తున్నా కాంగ్రెసు కార్యకర్తలకు ప్రధానవిషయాలే తెలియడంలేదని పశ్చిమ గోదావరి జిల్లా ప్రతినిధి శ్రీ విరమాన సేని వెంకటనారాయణ అన్నారు. కాంగ్రెసు సభ్యులూ, ప్రజాశాఖల నిర్వాహక సంఘాలూ తమ బాధ్యతలను గమనించడంలేదనీ, పాదయాత్రల సందర్భంలో చాలాఖర్చాయినా వచ్చినా చర్యతీసుకునే వీలు లేకపోయిందనీ చెప్పారు. సంస్థ ఇంకా పటిష్ఠం కావాలంటే ఇంటింటి లోపాలను సరిచేసుకోవాలన్నారు.

సహకార వ్యవసాయం ఇప్పటికే దేశంలో అమలులో ఉన్నదని ముఖ్యమంత్రి వెల్లడించిన అభిప్రాయంతో శ్రీ కొకుళం శాసనసభ సభ్యుడు శ్రీ పి. ఎన్. అప్పారావు ఏకీభవిస్తున్నానన్నారు. సేవా సహకార సంఘాల తీర్మానాన్ని శ్రీ అప్పారావు బలపరిచారు. మంత్రులందరూ అన్ని జిల్లాలలోనూ అధికారులనూ కాంగ్రెసు కార్యకర్తలనూ సమావేశపరచి కాంగ్రెసు కార్యకర్తల విజ్ఞప్తులను అధికారులు ఎంగుకు పరిశీలించటం లేదో తెలుసుకోవాలని సూచించారు.

సహకార వ్యవసాయం గురించి ప్రజలకుగల అనుమానాలన్నిటినీ ముఖ్యమంత్రి ప్రసంగం నివారించిందని ఖమ్మంమెట్టు శాసనసభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అన్నారు. కాంగ్రెసుకు ప్రతిగా బలవంతమైన ప్రతిపక్షం లేదని ముఖ్యమంత్రి చెప్పిన మాటలతో ఆమె ఏకీభవించారు. కాంగ్రెసులో చేరి పండ్లను పటిష్ఠం చేయవలసినదిగా యువసభలకు ఆమె విజ్ఞప్తిచేశారు.

1951 ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయింది. 1955 ఎన్నికలలో ప్రజాస్వామికపక్షాలన్నీ సమైక్యమై కమ్యూనిస్టులను ఓడించినవి. ఈ రెండు విపరీత పరిస్థితులు కాంగ్రెసు బలాన్ని విదితం చెయ్యడం లేదని పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి శ్రీ పరకాల శేషావతారం అన్నారు. కాంగ్రెసు వాదులలో అధికార వ్యామోహం ఎక్కువవుతున్నదన్నారు. కాంగ్రెసు ఆదర్శాలు అవగాహన కాకపోయినందువలన కార్యకర్తలలో అధికార వ్యామోహం ఎక్కువవుతోందన్నారు. కాంగ్రెసు కార్యకర్తలకు ప్రదేశ్ కాంగ్రెసు తగు శిక్షణ ఇచ్చి సహాయపడాలని సూచించారు. నాగపూరు కాంగ్రెసు తీర్మానాలవల్ల వ్యవసాయ కార్మికులూ, కవులు దార్లూ, సన్నకారు రైతులకు చాలా ఉత్సాహం కలిగింది కనుక వారిని కాంగ్రెసులో చేర్చడానికి యత్నించాలన్నారు. పంచాయతీ ఎన్నికల సందర్భంలో స్పష్టమైన కార్యవిధానాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయించాలన్నారు.

శాసనసభ్యులందరు తమ తమ నియోజకవర్గాలలో వారానికొక సారి పర్యటించాలని శ్రీ యాకూబ్ ఆలీ సూచించారు. శాసనసభ్యులు ఎంతసేపటికీ తమసొంత వ్యవహారాలనే చూచుకొంటున్నారని ఆరోపించారు. కాంగ్రెసు పార్టీ పత్రిక కనీసం 25 ప్రతులయినా ఒక్కొక్క కాంగ్రెసు వాది అమ్మాలని ప్రదేశ్ కాంగ్రెసు ఆదేశించాలని సూచించారు. అవినీతి పరులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.

రెవెన్యూ మంత్రి శ్రీ కళావెంకట్రావు, పూర్వ హైదరాబాదు శాసనసభ మాజీ శాసనసభాపతి శ్రీ కె. ఎస్. వైద్య, శాసన సభ్యుడు రుణయ్యనాయుడుగారల మృతికి సంతాపం తీర్మానించారు.

కళానగర్ లో కోలాహలం

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 25: ప్రథమ ఆంధ్రప్రదేశ్ రాజకీయ మహాసభలు నేడు చరిత్రాత్మకమైన ఈ ఖమ్మంపట్టణంలో ప్రారంభమైనవి. కళానగర్ అట్రావు నగర్ లో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడికిలి రంగారెడ్డి పతాకోత్సవం చేశారు.

అంతకుముందు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుకు ఘనస్వాగతం మిచ్చారు. మంత్రులు కాంగ్రెస్ నాయకులు రాత్రే వచ్చారు. అతిథులందరికీ శ్రీ జలగం వెంకటరావు స్వాగతమిచ్చారు. పట్టణమంతా పతాకాలు, తోరణాలతో అలంకరించారు. కళానగర్ లో పదిమైళ్ళు పొడుగునా దుకాణాలు 50 వేలమంది ప్రేక్షకులకు సౌకర్యం కల్గిస్తున్నాయి. పంపా ద్వారానికి కీ. శే. జమలాపురం కేశవరావు పేరు పెట్టారు. జనం విరివిగా వస్తున్నారు. పురపాలక కార్మికులు, ఇతర కార్యకర్తలు పట్టణం పరిశుభ్రంగా వుంచడానికి రాత్రిం బవళ్లు కృషి చేస్తున్నారు. మాచ్ ఖండ్ నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా ఎక్కువ చేశారు. రెండు శక్తివంతమైన డీసెల్ ఇంజన్లు సిద్ధంగా వుంచారు. దీనివల్ల నిరంతరం విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి రేపు మధ్యాహ్నం 12 గంటలకు వస్తున్నారు. హైదరాబాదుకు 10-30 లకు ప్రత్యేక విమానంలో వచ్చి అక్కడి నుంచి కారులో వస్తారు.

పతాకోత్సవ కార్యక్రమములో శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, మంత్రులు జె. వి. నరసింగరావు, బ్రహ్మానందరెడ్డి, భగవంతరావు, తిమ్మారెడ్డి పార్లమెంటు సభ్యులు రాజా రామేశ్వరరావు, నరోత్తమరెడ్డి గారలు, ఎగువ సభ సభ్యులు పెమ్మరాజు వెంకట్రావు సిద్దారెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, ఎర్రం సత్యనారాయణ వగైరా పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగం అభివృద్ధి

వ్యాపార రంగంకన్న మిన్నగా ఉందని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25: దేశంలో ప్రభుత్వరంగం బాగా అభివృద్ధి చెందుతోందని, ప్రైవేటు రంగంకన్నా అన్నివిధాలా గాను బాగా నడుస్తోందని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు వివరించారు.

భారత ప్రజా పరిపాలన పరిషత్తు పంచమ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు: పార్లమెంటులోను, బయట గూడా, ప్రభుత్వ రంగాన్ని గురించి విమర్శ జరుగుతోంది. అయితే అట్లా జరగాలి గూడాను. అయితే అదంతా సవ్యంగా వున్నదని మాత్రం అనుకోకండి. ప్రైవేటు రంగం ఇటువంటి విమర్శలకు గురి కావలసిన అవసరం లేదు. ప్రభుత్వ రంగాన్ని గురించి రోజూ పత్రికలు ఏవో వ్రాస్తూనే వుంటాయి. ఏమైనా ప్రభుత్వం రంగం బాగా పని చేస్తోంది. అందులో పని చేస్తున్న వాళ్ళంతా బాగా చేస్తున్నారు.

పరిపాలకులను గూర్చి మాట్లాడుతూ. క్రింది ఉద్యోగులలో శక్తి సామర్థ్యాలు పెరగాలని ప్రజలతో వారికి వుండేటంతి సంబంధం మరి యెవ్వరికి వుండదని, అందువల్ల వారి ప్రాముఖ్యం గూడా విశేషం అని ప్రధాన మంత్రి విశదం చేశారు. అంతేగాక ఉద్యోగులంతా, సోషలిస్టు సమాజ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకు పని చెయ్యాలని గూడా ఆయన కోరారు.

ఉద్యోగి బృందం వ్యవహారాలను తొందరగా ముగించే ఏర్పాట్లకు దిగాలని, ప్రజలకు అవసరంలేని పనిని సృష్టించడంలో నిబ్బందికివున్న తెల్విలేటలు తినకు చాలా ఆశ్చర్యాన్ని కలిస్తున్నాయని ఆయన చెప్పాగు. ఆ తర్వాతి పంచాయతీలు, సహకార సంఘాలు, మొదలైన విషయాలను గురించి మాట్లాడారు.

కాశ్మీర్ కుట్రను అజాద్ కాశ్మీర్ ప్రజలు త్రోసివేసిన ఉత్తరాలు చెల్లవు

జమ్ము, ఏప్రిల్ 25: జమ్ము-కాశ్మీరులో భారతసైనిక స్థావరాలు, యుద్ధ పరికరాలు, కమాండర్లు, గురించి అజాద్ కాశ్మీర్ ప్రభుత్వ కమీషనరు అబుల్ హమీద్ పేర వ్రాసిన కొన్ని ఉత్తరాలను నేడు న్యాయస్థానంలో నేరారోపకులు బయటపెట్టారు. సంతకం గుల్జార్ ఖాన్ అని ఉన్నది. నిధులు పంపమని కూడా ఈ ఉత్తరంలో కోరారు.

ఈ గుల్జార్ ఖాన్ ఈ ఉత్తరాలను మహమ్మద్ అమీన్ అనే అతనికి ఇచ్చారు. యుద్ధవిరమణ శ్రేణిదాటి పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీరులో ఈ ఉత్తరాలు అందాలని అతనిని ఆదేశించారట.

సాక్షి అహమ్మద్ పండిట్ ఈ విషయం న్యాయస్థానంలో చెప్పాడు. మహమద్ అమీన్ కూడా ఈ కేసులో సాక్షిగా ఉన్నాడు. ఈ ఉత్తరాలు పోలీసులకివ్వటం మంచిదని తను అమీనుకు చెప్పినట్లు కూడా అహమద్ పండిట్ తెలిపాడు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: ఇటీవలి దాకా ఐక్యరాజ్య సమితిలో భారత దేశపు శాశ్వత ప్రతినిధిగా ఉన్న శ్రీ ఆర్థర్ ఎస్. లాల్ ను ఆస్ట్రియా రాయబారిగా నియమించినట్లు భారత విదేశాంగశాఖ ఇవాళ ప్రకటించింది.

చైనా అగ్రహం

(1 వ పేజీ తరువాయి)

దించిందని దలైలామా తేజ్ పూర్ ప్రకటనలోవుంది. కాని 1956 లో ఈయన ఈ ఒప్పందం టిబెట్టు ప్రజల యోగక్షేమాలకు ఎంతో అనుకూలంగా వున్నదని, టిబెట్టు ప్రజల అభివృద్ధికి ఇంగువల్ల మార్గం ఏర్పడిందని దలైలామా ప్రకటించారు.

కమ్యూనిస్టు చైనాక్రింద టిబెట్టుకు స్వయంపాలనం అంటూ లేకుండా పోయిందని, అన్ని ముఖ్యమైన నిర్ణయాలను చైనా అధికారులే చేస్తున్నారని దలైలామా తేజ్ పూర్ ప్రకటనలో వుంది.

కాని 1955 లో దలైలామా ఇట్లా అన్నారు: టిబెట్టు చిన్న, పెద్ద, ఏమి చేసినా, చైనావారు టిబెట్టు వారితో సంప్రదించే చేస్తున్నారు. టిబెట్టు ప్రజల ఇష్టానుసారమే ఈ పనులు అమలులోకి వస్తున్నాయి.

తేజ్ పూర్ ప్రకటనలో చైనా సేనలు లామాలను చంపినట్లు, విహారాలను నాశనం చేసినట్లు, బౌద్ధబిక్షువుల తీసుకుపోయి రోడ్డు పనులలో నియోగించినట్లు వుంది.

1956 లో దలైలామా అన్నమాటలు ఇట్లా వున్నాయి: చైనా కమ్యూనిస్టులు అన్నమాట ప్రకారం నడుస్తున్నారు. మత స్వాతంత్ర్యం ఇస్తున్నారు. లామాలను జాగ్రత్తగా రక్షిస్తున్నారు. ప్రతియేడు భిక్షువులకు దానాలు ఇస్తున్నారు.

జయప్రకాశ్ ప్రకటనలు

టిబెట్టుపై భారతదేశానికి ఏవో గుర్తుహక్కులు వున్నాయని, వాటిని భారతదేశం తిరిగి స్థాపించుకోవాలని శ్రీ జయప్రకాశ్ చెప్తున్న ప్రకటనలు, ప్రసంగాలు నేడు క్వింటంగ్ డెయిలీలో ఖండనకు గురియైనాయి." శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఈ ఆశలన్నీ అడియాసలు. టిబెట్టుమీద గుత్తహక్కులుసంపాయించి చిత్రాంతాన్ని దోచుకుందామని, దాన్ని భారతదేశం వలసగా మారుద్దామని అనుకుంటున్నవాళ్ళ ఆశలన్నీ అడియాసలే"నని ఈ పత్రిక వ్రాసింది.

ఈ విషయాన్ని గురించి వ్రాసిన వ్యాసానికి ఈపత్రిక "బ్రిటిష్ సామ్రాజ్యవాదుల శిష్యులు"అని పేరుపెట్టింది. శ్రీ నారాయణ్ తనయొక్క అర్భాటాలవల్ల భారత విస్తరణ వాదులు బ్రిటిష్ సామ్రాజ్యవాదం వారసులని అపోహపడినట్లయిందని ఈవ్యాసంలో తేల్చింది.

"శ్రీనారాయణ్ ఇంకొ అడుగుముందు గూడా వేస్తున్నారు. భారత దేశం పూర్వం చాలా తప్పులుచేసిందని, అటువంటి తప్పులలో టిబెట్టుపై చైనా ప్రభుత్వానికి అపోహపడడం ఒకటి అని శ్రీ నారాయణ్ అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే, భారతవిస్తరణ వాదులు తమ బ్రిటిష్ పెత్తందార్ల కన్నా ఎక్కువ దురాక్రమణ బుద్ధిని పెట్టుకున్నట్లు వ్యక్తం అవుతోంది" అనికూడా వ్యాసంలో వుంది.

ఈ వ్యాసంలో ఇంకా ఇట్లా వుంది: "భారత విస్తరణ వాదులు టిబెట్టును ఒక దేశం అంటూ ప్రచారం చేస్తున్నారు. అది నిజం కాదు. టిబెట్టు దేశం కాదు. అది చైనాలో విడదీయడానికి వీలులేని భాగం. టిబెట్టుమీద చైనాకు తిరుగులేని హక్కులు వున్నాయి. దీన్ని ఎవ్వరూ కాదనలేరు. టాకింగ్ పామోలో నేడు షెంగ్ లింగ్ ఒక వ్యాసం వ్రాశారు. అందులో శ్రీ నారాయణ్ వాదాన్ని ఆయన గట్టిగా పూర్వపక్షం చేశారు.

"టిబెట్టును స్వతంత్రదేశంగా భారతదేశం ప్రకటించాలని, టిబెట్టుకు స్వయంపాలనం అనడం అర్థంలేదని, టిబెట్టులో శాంతియుతమైన మార్పులు తీసుకురాగల్గిన దేశం ఆసియాలో ఒక్క భారతదేశమేనని శ్రీ నారాయణ్ అంటున్నారు.

"టిబెట్టుపై చైనా సార్వభౌమాధికారాన్ని కొనసాగించాలి, శ్రీ నారాయణ్, సిగ్గుఅన్నది లేకుండా, భారతదేశం టిబెట్టు సంరక్షురాలు గార్డియన్ అయినట్లు మాట్లాడుతున్నారు"

టిబెట్ సమస్య

అనుచరులతో దలైలామా చర్చలు

మసూరీ, ఏప్రిల్ 25: నిన్న తాను శ్రీ నెహ్రూతో జరిపిన సమాలోచనల దృష్ట్యా దలైలామా తన అనుచరులతో నేడు టిబెట్టు వ్యవహారాలను గురించి చర్చించారు.

శ్రీ నెహ్రూతో మాట్లాడిన అనంతరం దలైలామాకు టిబెట్టును గురించి ఎట్లా ఆలోచించాలో అర్థమైందని, ఈ సమాలోచనలకుముందు, అనంతరం, శ్రీ నెహ్రూ పత్రికా విలేఖరులతో జరిపిన గోష్ఠివల్లగూడా టిబెట్టులకు మించి ఆలోచన కుదిరిందని పరిశీలకులు చెబుతున్నారు.

టిబెట్టు స్వయం పాలనాన్ని గూర్చి చైనావారితో మాట్లాడి లాభంలేదని తేలినతర్వాతనే దలైలామాలాసానుంచి పారిపోయి వచ్చారని, టిబెట్టు విషయంలో చైనా అనుసరిస్తున్న విధానం పట్ల తన తీవ్ర అభిక్షేపణను తెలియజేయడంకోసమే, ఆయన ఇటువంటి నిర్ణయాన్ని చేసుకున్నారనిగూడా ఈ వర్గాలవారు అంటున్నారు.

పంచన్‌లామాగాని, లేక చైనా దూత లెవరైనాసరేగానివచ్చి దలైలామాను కలుసుకొని మాట్లాడవచ్చునని శ్రీ నెహ్రూ చేసి వున్న అగ్రుతి ప్రకటనవల్ల, భారతదేశాన్ని గూర్చి చైనా సాగిస్తున్న ప్రచారం పూర్తిగా వృథాఅయిపోయే పరిస్థితి ఏర్పడిందని, ఆ ప్రచారంలోవున్న కొరాన్ని ఈ ప్రకటన తొలగించివేసిందనిగూడా వీరు చెబుతున్నారు.

ఇప్పుడు ఈ సమస్యగూర్చి చైనాతో ఎట్లా మాట్లాడాలో, ఎట్లా తేల్చుకోవాలో, దలైలామా తన అనుచరులతో సంప్రదిస్తారుట. ఈ సంప్రదింపుల సంగతులను ఎప్పటికి అప్పుడు శ్రీ నెహ్రూకు తెలియజేస్తూ వుంటారుట.

తిరిగి టిబెట్టుమీద చైనా అధికారాన్ని గుర్తించి, ఆ అధికారంక్రింద టిబెట్టుకు స్వయంపాలనం వుండే పద్ధతి ప్రకారం చైనాతో రాజీపడటానికి, దలైలామా సిద్ధంగా వున్నట్లుగూడా తెలుస్తోంది.

పొగాకు పరిశ్రమ

ఢిల్లీలో మే 8 న సమావేశం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 26: కేంద్ర ప్రభుత్వ ఆదాయం, పౌరవ్యయాలశాఖ మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి సూచనపై పొగాకు పరిశ్రమతో సంబంధం గలవారందరి సమావేశం మే 8-వ తేదీన ఢిల్లీలో జరుగుతుంది.

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఇవాళ యిక్కడ యీ సంగతి చెప్పారు. డా॥ బెజవాడ గోపాలరెడ్డి ఇటీవల హైదరాబాదు వచ్చినప్పుడు పొగాకు ఉత్పత్తిదారులూ, వ్యాపారస్థులతో వారు జరిపిన సమావేశం సంగతిని యీ సందర్భంలో శ్రీ తిమ్మారెడ్డి గుర్తుచేశారు. పొగాకుపై ఎక్సయిజు సుంకంద్వారా కేంద్రప్రభుత్వానికి సాలీనా రు 26 కోట్లదాకా ఆదాయం వస్తోంది. అందులో సుమారు రు 20 కోట్లదాకా ఆంధ్రనుంచి వస్తోంది.

డా॥ గోపాలరెడ్డినుంచి వచ్చిన వర్తమానంప్రకారం ఈ సమావేశంలో యీ క్రింది అంశాలనుగురించి చర్చిస్తారు: (1) ప్రభుత్వ అజమాయిషీతో ఆంధ్రప్రదేశ్ లో సిగరెట్ ఫ్యాక్టరీ నెలకొల్పే సమస్య.

(2) విదేశాలలోని వ్యాపారస్థులకు ఎగుమతిచేసే పొగాకు కోటాలను ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా ఉత్పత్తిదారులందరి మధ్యా సమానంగా పంపిణీ చేసే సమస్య (3) గుంటూరులో ఏర్పాటు చేయదలచిన కేంద్ర గిడ్డంగుల నిర్మాణ సంస్థలో పొగాకు పంటను కూడా చేర్చే సమస్య (4) వర్జినియా పొగాకు కనీసధరను నిర్ణయించే సమస్య.

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖలో మంత్రి శ్రీ కనుగో వ్యవసాయ మంత్రి శ్రీ దేశ్ ముఖ్ కూడా శ్రీగోపాలరెడ్డితో పాటు ఈ సమావేశంలోపాల్గొంటారు. ఆంధ్ర ప్రతినిధులుగా రాష్ట్ర ఆర్థిక మంత్రి, వ్యవసాయ మంత్రి, తూర్పు గోదావరిజిల్లా మార్కెటింగ్ సొసైటి అధ్యక్షుడు శ్రీరాయుడు గుంటూరు మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ విరారెడ్డి శాసన సభ్యుడు శ్రీ మేడూరి నాగేశ్వరరావు ఇంకా ఇద్దరు ఈ సమావేశంలో పాల్గొంటారు.

'అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమగ్రమైనదిగా ఉండాలి'

ఐక్కకు క్రుష్చేవ్ జవాబు: మాక్మిలన్ సూచనకు రష్యా ప్రధాని హర్షం

మాస్కో, ఏప్రిల్ 25: అణ్వస్త్ర పరీక్షల నిషేధం వ్యవహారంలో ఆకాశ పరీక్షలను, అంతర్జల పరీక్షలను, భూగర్భ పరీక్షలను మొత్తం అన్నిరకాలపరీక్షలను చేర్చాలని కోరుతూ రష్యా ప్రధానమంత్రి శ్రీ క్రుష్చేవ్ అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు ఒక ఉత్తరం వ్రాశారు.

జనీవాలో జరుగుతున్న సమాలోచనలు విఫలంకాకుండా వుండాలంటే ఏమి చెయ్యాలో సూచిస్తూ మొన్న 18 న శ్రీ ఐసెన్‌హోవర్ వ్రాసిన ఉత్తరానికి జబాబుగా రష్యాప్రధాని ఈ ఉత్తరం వ్రాసినట్లు టాస్ వార్తా సంస్థ తెలియజేస్తున్నది.

శ్రీ క్రుష్చేవ్ ఈ ప్రత్యుత్తరాన్ని అమెరికాలోని రష్యా రాయబారి నిన్న అమెరికా విదేశాంగశాఖకు అందజేశారు.

ఆకాశంలో 30 మైళ్ళు, అంతకు లోపు ఎత్తున జరిగే అణ్వస్త్ర పరీక్షలను గూడా రష్యా, అమెరికాలు నిషేధించాలని అమెరికా అధ్యక్షుడు తన ఏప్రిల్ 13 ఉత్తరంలో సూచించారు.

ఇటువంటి ఏర్పాట్లతో ఈ సమస్య పరిష్కారంకాదని, ఆకాశంలో 30 మైళ్లకు పైగాపోయి ఈ పరీక్షలు జరిపినా, ఆ పరీక్షలవల్ల మానవులకానికి జరిగే చెరుపు ఎట్లాగూ జరుగుతుందిగాబట్టి, అసలు ఆకాశంలోగూడా ఈ అస్త్ర పరీక్షలను జరపడం మానివెయ్యాలని శ్రీ క్రుష్చేవ్ తన ఈ ఉత్తరంలో అమెరికా అధ్యక్షుడికి సూచించారు.

బ్రిటిషు ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్ కు గూడా శ్రీ క్రుష్చేవ్ ఒక ఉత్తరం వ్రాశారు. శ్రీ మాక్మిలన్ గూడా ఏప్రిల్ 18 నే, శ్రీ ఐసెన్‌హోవర్ ప్రతిపాదనలను బలపరుస్తూ రష్యాకు ఒక ఉత్తరం వ్రాశారు. దానికి ప్రత్యుత్తరంగా ఇప్పుడు శ్రీ క్రుష్చేవ్ ఈ ఉత్తరం వ్రాశారు. బ్రిటన్‌లోని సోవియట్ రాయబారి శ్రీ జోకబ్ మాలిక్, ఈ ఉత్తరాన్ని బ్రిటిషు విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్‌కు అందజేశారు.

అయితే శ్రీ మాక్మిలన్ ఉత్తరంలో అణ్వస్త్ర పరీక్షా నివారణ పర్యవేక్షణ వ్యవహారాన్ని గురించి కొన్ని సూచనలు వున్నాయి. ఆ సూచనలను శ్రీ క్రుష్చేవ్ తమ ఉత్తరంలో మెచ్చుకున్నారు. అణ్వస్త్ర పరీక్ష నివారణం విషయంలో పర్యవేక్షక బృందాలు ప్రతిదేశంలోను సాటు పరితనిఖీలు చేస్తూవుంటే బాగుంటుందని శ్రీ మాక్మిలన్ సూచించారు.

సహకారసేద్యం: ఇందిరా స్పష్టీకరణ

(1 వ పేజీ తరువాయి)

చెప్పవచ్చునని, కొంతవరకు విజయానికి కారణం అభ్యర్థి మంచితనం కూడానని చెప్పారు.

ఒరిస్సాలో మంత్రివర్గ విషయంలో ఇదమిత్థంగా ఏ నిర్ణయాన్ని కాంగ్రెసు అధిష్టానవర్గం తీసుకోలేదన్నారు. గణతంత్ర పరిషత్ కాంగ్రెసు విధానాలను, కార్యక్రమాన్ని ఆమోదిస్తేనేగాని మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు వీలు లేదని, గణతంత్ర పరిషత్ యింకా భిన్నమైన అభిప్రాయాలు కలిగివుందని ఆమె చెప్పారు.

కాంగ్రెసులోకి యువజనులను ఆకర్షించేందుకు ఏమిచెస్తున్నారని అడుగగా అది ఒక సంక్లిష్టమైన ప్రశ్నే అన్నారు. యువజనులను తాము ఆకర్షించినా స్థానికకాంగ్రెసుసంఘాలపై ఆ కార్యక్రమం సాఫల్యత ఆధారపడి వుందన్నారు.

యువజనులు వాస్తవక్షేత్రపుకే మొగ్గుతున్నారు గదా అనీ అడుగగా శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ యిప్పుడు కాంగ్రెసు అవలంబించిన సహకార సేద్యంవంటి ఉజ్జ్వల విధానం ప్రజల్లో కొత్త పుత్సాహాన్ని రేకెత్తిస్తాం దన్నారు. దేశంలో భూమి సంస్కరణ శాసనాలు యింకా కొంచెం తొందరగా అమలులోకి రావలసి వుంట

పురపాలకుల విదేశయానాలు

కార్పొరేషన్ డబ్బు ఖర్చుపెట్టరాదు: బొంబాయి హైకోర్టుతీర్పు

నాగపూర్, ఏప్రిల్ 25 • ఇంగ్లండులోని యార్క్ షైర్‌లో జరిగే ఆరోగ్యమహాసభకు నాగపూర్ పురపాలక సభ్యులు పోకుండా ఉత్తర్వు జారీచేయించవలసిందని పన్నులు చెల్లించే ఇద్దరు పౌరులు పెట్టుకొన్న దరఖాస్తును బొంబాయి హైకోర్టు సమర్థించింది.

ప్రజలకడుతున్న పన్నులవల్ల వస్తున్న మొత్తాలను, ఇట్లా కార్పొరేషన్ పనులుగాని పనులకు ఖర్చుపెట్టరాదని వీరు వాదించారు. అట్లా అని వారు తమ దరఖాస్తులో విన్నవించుకున్నారు

న్యా॥ శ్రీ సుధోల్‌కర్, న్యా॥ శ్రీ వాయక్ లు ఈ దరఖాస్తుపై తీర్పునిస్తూ ఇటువంటి ఖర్చులు పెట్టే అధికారం నగర పాలకసంఘానికి లేదని స్పష్టం చేశారు

యోగ వ్యాయామ శిక్షణ తరగతులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 కైవల్యధామ ఎస్ ఎమ్ వై ఎమ్ సమితి లోనూ వ్వాపద్ద 1959 మే ఒకటినుంచి నిర్వహించే యోగశిక్షణ తరగతులను ప్రభుత్వం ఆమోదించి, వ్యాయామ విద్యాబోధకులకు సిఫార్సుచేసిన మాట నిజమేనా అని యీవాళ రాజ్యసభలో శ్రీ వి. కె. ధాగే, కేంద్ర విద్యామంత్రి డా॥ కె. ఎల్. శ్రీమాలీని అడిగారు అదే నిజమైతే, యెంత మొత్తం గ్రాంటుగా యిచ్చారనికూడా అడిగారు.

విశోద, వ్యాయామ విద్యాకేంద్ర ఫలహారసంస్థ సిఫార్సుపై భారత ప్రభుత్వం యీ శిక్షణ తరగతులను ఆమోదించారని పై ప్రశ్నకు డా. కె. ఎల్. శ్రీమాలి జవాబుచెప్పారు ఇందుకోసం కైవల్యధామ ఎస్. ఎం వై ఎం సమితికి యింతవరకూ గ్రాంటు యివ్వలేదనీ, అయితే, ఆ శిక్షణ తరగతుల కయ్యే ఖర్చులో కొంతభాగంగా రూ 2640 ల గ్రాంటు యివ్వవలసిందని ఆ సంస్థపెట్టుకొన్న అభ్యర్థనను పరిశీలిస్తున్నారనీ ఆయన తెలియజేశారు.

లావోస్ కొత్తరాయబారి

న్యూఢిల్లీ, ఏప్రిలు 24 స్వదేశానికి పిలిపించబడిన శ్రీ ఖంఫళ్ సాన్యాస్లానే శ్రీబూవానీ ఇండియాలోలావోస్ రాయబారిగా నియుక్తులైనట్లు విదేశాంగ వ్యవహారాలశాఖ నేడొక ప్రకటన చేసింది.

శ్రీ బూవానీ వయస్సు 44 ఏళ్లు. ఆయన అనేక ముఖ్యమైన పదవులు నిర్వహించారు 1956 మార్చినుంచి 1958 ఆగస్టువరకు విదేశాంగ వ్యవహారాల సహాయకార్యదర్శిగా లావోస్ ప్రభుత్వంలో పనిచేశారు

బెంగుళూరు, మద్రాసు, హైదరాబాదులకు మరల రాక

మీ బాధలకు కవిరాజ్ దుర్గాదత్త శర్మ, వైద్య వాచస్పతిని సంప్రదించండి



వీరు మైసూరు, హాస్సన్, దావణ్‌గెరె, సేలం, పాండిచ్చేరి, కడలూరు, కుంబకోణం, తంజావూరు, తిరుచినాపల్లి, మధురై, తిరునల్వేలి, తిరువేంద్రం, క్విలన్, కొట్టాయం, అలప్పే, ఎర్నాకులం, త్రిచూర్, కాలికట్, పాలఘాట్, కోయంబత్తూరు మరికొములనుండి మరల బెంగుళూరు, మద్రాసు, హైదరాబాదులకు వస్తున్నారు

బెంగుళూరు ప్రతినెల తిరుగు ప్రయాణం 27 (సా॥ 8—7-30) 28 వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 12-30వరకు) మద్రాసు ఉడ్‌లాండ్ హోటల్ నెం 5 సంపంగి టాంక్ రోడ్ ఫోన్ 2161

మదరాసు ప్రతినెల తిరుగు ప్రయాణం 28 వ తేదీ సా॥ (4—7-30) 29 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 11-00) ఉడిలాండ్స్ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్ మైలాపూర్ ఫోన్ 86461

హైదరాబాదు ప్రతినెల తిరుగు ప్రయాణం 29 వ తేదీ (సా॥ 4-0—7-30 వరకు) 30వ తేదీ (ఉ॥ 7-30 మ॥ 12-30) తాజ్ మహల్ హోటల్ కింగ్ కోఠీ రోడ్, ఫోన్ 5591

పకోలములో చేరుటకు విరూనంలో వెళ్లేవారు సమయం గమనించి క్రింది జబ్బులకు వారి అమూల్యసలహాపొందండి

గుండెజబ్బు అతిసారం, అజీర్ణ వ్యాధులు, మూలశంఖు, భగందరము, మతిభ్రమ, నరముల బలహీనం, రక్త దోషాలు, ఉబ్బసం, మూర్ఛ క్షయ, బోదకాలు, సంటినొప్పులు

Navratna Kalpa Pharmacy, Jullundur City (India)

కోతుల ఎగుమతి

కనీటి ఏర్పాటుకు లోక్‌సభ నిరాకృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 కోతుల ఎగుమతి విషయమై పరిశీలన జరిపేందుకు పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ మోహన్ స్వరూప్ ప్రతిపాదించిన తీర్మానాన్ని లోక్ సభ నిరాకరించింది

శ్రీ స్వరూప్ మొదట కోతుల ఎగుమతిని నిషేధించాలనే తీర్మానం ప్రతిపాదించతలిచారు కాని సభవారి సమ్మతితో దానిని ఉపసంహరించుకొని, అందుకు బదులుగా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు

దీనిపై గంటన్నరసేపు చర్చ జరిగింది జనసంఘ సభ్యుడు శ్రీ అస్సార్ అళ్లకుడు, మహాత్మాగాంధి మొదలగువారి అడుగు జాడలలోనడిచే భారతీయులు కోతుల ఎగుమతికీ, ఎడేశాలలో వాటిపట్ల జరిగే క్రూర్యాలకూ ఎట్లా ఒప్పుకోగలరని ప్రశ్నించారు శ్రీ ఖాదీవాలా (కాం) ఈ ఎగుమతి మన జీవకారుణ్య సిద్ధాంతాలకు, సంప్రదాయాలకూ పూర్తిగా విరుద్ధమన్నారు.

శ్రీ వి పి నాయర్ (క) కోతుల ఎగుమతిని అనుమతించటం ద్వారా భారతదేశం, శిశుపక్షు వాతాన్ని నివారించే ఔషధాల తయారీకి తోడ్పడుతోందనీ, ఈ తీర్మానాన్ని ప్రతిపాదించినవారూ, దానిని సమర్థిస్తున్నవారూ మానవకోటికి జరిగే మహోపకారాన్ని గణించాలిగాలి, మనోభావాలకు లొంగిపోరాదనీ అన్నారు.

వాణిజ్య మంత్రి శ్రీ ఎస్ కనుంగో, అసలు తీర్మానాన్నీ, బదులు తీర్మానాన్నీ కూడా అంగీకరించజాలమన్నారు 1955 లో కొన్నాళ్లు ఎగుమతి నిషేధించారనీ, కాని ప్రపంచంలో శిశుపక్షువాతి వ్యాధి నిరోధానికి తోడ్పడే నిమిత్తం తిరిగి అనుమతించారనీ, పట్టుకోవటం దగ్గరనుంచి ఓడ ఎక్కించేవరకూ కోతులనుఏ విధంగానూ హింసించకుండా తగు ఏర్పాట్లు చేయబడినవనీ అన్నారు.

భారత దేశానికి అరబ్ రిపబ్లిక్ కొత్త రాయబారి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 స్వదేశానికి పిలిపించిన శ్రీ ఒమార్ అబూ రీచెహ్ స్థానంలో శ్రీ అహమ్మద్ హాసన్ ఎల్ ఫీక్కీ, భారత దేశంలో సమష్టి అరబ్ రిపబ్లిక్ రాయబారిగా, నియమితులైనట్లు భారత విదేశ వ్యవహారాలశాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది

శ్రీ అహమ్మద్ హాసన్ ఎల్ ఫీక్ యుద్ధశాఖలో పనిచేసిన తర్వాత రోమ్‌లో ఈజిప్టు సైనిక ఉద్యోగిగాను తరవాత 1958 లో లిబియాలో ఈజిప్టు రాయబారిగాను పనిచేశారు

బియ్యంమిల్లుల పరిశ్రమ

కొత్తలైసెన్సింగ్ నిబంధనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 భారత ప్రభుత్వం 1956 వ సంవత్సరపు బియ్యపుమిల్లుల పరిశ్రమ (క్రమబద్ధం) చట్టం మేరకు బియ్యపుమిల్లుల పరిశ్రమ (క్రమబద్ధం, లైసెన్సింగు) నిబంధనలను ప్రకటించింది ఈ నిబంధనలు 1959 ఏప్రిల్ 22 వ తేదీనుంచీ అమలులోకి వచ్చాయి ఈ నిబంధనలు కొత్త బియ్యపుమిల్లుల స్థాపనకూ, మూసివేసిన బియ్యపుమిల్లులు తిరిగి పని ప్రారంభించడానికి అనుమతిపత్రాలను ఇవ్వడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు అధికారాన్ని ఇస్తున్నాయి. ప్రస్తుతం పని చేస్తున్న బియ్యపుమిల్లు యజమానికిగాని పర్మిటు ఇచ్చిన బియ్యపుమిల్లుల విషయంలోని లైసెన్సులు ఇవ్వడానికి పాటించవల్సిన షరతులనుకూడా యీ నిబంధనలు నిశేషిస్తున్నాయి ఆవిధంగా మంజూరైన లైసెన్సులు ఒకసంవత్సరాన్నిమించి చెల్లవు. బియ్యపుమిల్లులను నెలకొల్పడానికి పర్మిట్లు యిచ్చేముందు బియ్యం పుష్కలంగా సరఫరా కావడానికి అట్టి పర్మిటు మంజూరు చేయడం అవసరమైనదీ లేనిదీ, స్థానిక ఆర్థికవ్యవస్థపై దాని ప్రభావం ఎంతవరకూ వుంటేదీ, స్థానిక బియ్యం వ్యాపారంయొక్క పోకడలు, స్థానిక బియ్యపుమిల్లులలో అదనపు ఉత్పత్తి శక్తిని కల్పించడం యొక్క అవసరాన్నీ, దంపుడుబియ్యం పరిశ్రమస్థానికంగా బాగావ్యవస్థీకృతమై వున్నదీ, కొత్తబియ్యపుమిల్లు స్థాపనఫలితంగా దంపుడుబియ్యం పరిశ్రమకుకలిగే లాభనష్టాలను గురించి నిర్ధారణ చేసుకున్న మీదటనే యివ్వడం జరుగుతుంది

లైసెన్సు మంజూరు కావడానికి ముందు పర్మిటుదారు సెక్యూరిటీని డిపాజిటు చేయాలని యీ నిబంధనలు పేర్కొంటున్నాయి బియ్యపుమిల్లులు వివిధ ప్రయోజనాలకోసం ఎంతెల్లగా వుండేట్లు మరపట్టవల్సిందీ యీ నిబంధనలలో నిర్దేశించబడింది లైసెన్సుదారు సక్రమమైన, న్యాయమైన లెక్కలను అట్టిపెట్టాలనికూడా పేర్కొనబడింది ఈ నిబంధనలను ఉల్లంఘించిన సందర్భాలలో తీసుకునే చర్యలుకూడా యీ నిబంధనలలో వివరించారు

బొగ్గుగని పరికరాలు

దుర్గాపూర్ వద్ద యంత్రాగారాల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 రష్యాలోని టెక్నో ఎక్స్‌పోర్టువారి నుండి, వాణిజ్య పరిశ్రమలశాఖకు బొగ్గుగని పరికరాలను ఉత్పత్తిచేసే కార్ఖానా విషయమై సవివరమైన ప్రాజెక్టు నివేదిక యీ వాళ్లి అందింది ఈ కార్ఖానాను పశ్చిమ బెంగాలులోని గుర్గాపూర్ వద్ద నెలకొల్పుతారు

సమగ్రమైన ప్రాజెక్టు నివేదికను తయారుచేయడం విషయమై నిరుడు కాంట్రాక్టు కుదుర్చుకోడం అయిందనే విషయం పాఠకులకు విదితమే రష్యా ఇచ్చే 50 కోట్ల రూబుల్ల రుణంతో నెలకొల్పే ప్రాజెక్టులలో ఇది ఒకటి భారీ ఇంజినీరింగు కార్పొరేషను లిమిటెడ్‌కు ఇందుకు సంబంధించిన పని అప్పగించబడింది

ఏప్రిల్ 13 తేజ్‌పూర్ నుంచి బయలుదేరిన విమానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 ఏప్రిల్ 13 న అధికారులదగ్గర అనుమతిని సంపాయించకుండా ఇద్దరు జర్నలిస్టులతో తేజ్ పూర్ నుంచి ఒక విమానం బయలుదేరి వెళ్ళినంగుకు, ఆ విమానం సారథిపై క్రమశిక్షణచర్యలు నడిపించబడుతున్నట్లు పౌర విమానశాఖ డిప్యూటీమంత్రి శ్రీ అహ్మద్ మొహ్యుద్దీన్ నేడు లోక్ సభలో వెల్లడిచేశారు

'అభివృద్ధి కార్యకలాపాలతో ఖర్చులు పెరగక తప్పదు'

పరిపాలన ఖర్చుల హెచ్చుదలపై విమర్శకు శ్రీ గోపాలరెడ్డి జవాబు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 జీతభత్యాలు నిర్వహణ, పౌరుల ఖర్చులు 1957-58 లో కంటె 58-59 లో 83 4 కోట్లు హెచ్చాయనీ, మళ్ళీ ఇందులో తింతి-తపాలా, రైల్వే శాఖల ఖర్చులు చేరనే లేదనీ ఇవివరకు రెవిన్యూ, పౌర వ్యయశాఖ మంత్రిగా వుండిన శ్రీ ఎం సి పా యివ్వాళ రాజ్యసభలో అన్నారు

పరిపాలన ఖర్చులు ఎంత విపరీతంగా పెరిగిపోతున్నవో ఈ అంకె స్పష్టం చేస్తున్నదని ఆయన అన్నారు ఇంకా చాలామంది సభ్యులు, డబ్బు కేటాయింపు బిల్లుపై చర్చలో, పరిపాలన ఖర్చులు పెరగటాన్ని విమర్శించి, తగ్గించటానికి ప్రభుత్వం గట్టిగా పూనుకోవాలన్నారు

రెవిన్యూ పౌర వ్యయశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి చర్చకు జవాబు చెబుతూ అభివృద్ధి కార్యకలాపాలు పెరుగుతున్నప్పుడు, వాటని నిర్వహించే సిబ్బంది వగైరా అవసరం కనుక పరిపాలన ఖర్చులుగూడా పెరగటం సహజమే నన్నారు శ్రీ సాపేర్కొన్న పెరుగుదల వివరాలను సభవారికి అందజేస్తామన్నారు.

అనంతరం సభవారు బిల్లుకు ఆమోదం తెలిపారు

చర్చలో శ్రీ పృథ్వీరాజ్ కపూర్ మనదేశంలో ప్రసాదన పరికరాలు (మేకప్ మెటీరియల్) ఉత్పత్తిచేయటానికి ఒక పరిశోధనా సంస్థను స్థాపించటం అవసరమన్నారు శ్రీ ఎం. గోవిందరెడ్డి మైసూరులో ముడిఫిలింఫ్యాక్టరీ పెట్టాలన్నారు

వేతన నిర్ణయ సంఘాలు

కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ అబిదల్లీ ఇప్పటి నాలుగు వేతన నిర్ణయ సంఘాల (వేజ్ బోర్డులు) వల్ల గడించిన అనుభవంతో ఇకమీదట ఈ సంఘాలను నియమించే విషయం ఆలోచించబడుతుందని చెప్పారు

కార్మికుల వేతనాలు జాతీయాదాయం పెరుగుదలకు గానీ, ఉత్పత్తి శక్తి హెచ్చుదలకుగానీ అనుగుణంగా పెరగలేదనే మాట నిజం కాదనికూడా ఆయన అన్నారు

ఈ బిల్లు ఆమోదింపబడిన తర్వాత శ్రీ గోపాలరెడ్డి ఆర్థికబిల్లును చర్చకు ప్రతిపాదించారు

రైల్వేలకు స్లీపర్ల దిగుమతి వుండదు

శ్రీ జగ్జీవన్‌రాం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : రైల్వేలకు కావలసిన స్లీపర్లను,—కొయ్య, కాంక్రీటు, ఇనుము స్లీపర్లు అన్నింటిని గూడా ఇకనుంచి భారతదేశంలోనే కొంటామని, విదేశాలనుంచి తెప్పించం అని, రైల్వేమంత్రి శ్రీ జగ్జీవనరాం మొన్న లోక్ సభలో ఈ స్లీపర్ల దిగుమతిని గూర్చి జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శుక్లా యీ చర్చను ప్రారంభించారు. ఇదిదాదాపు రెండుగంటలపాటు జరిగింది. ఈ స్లీపర్ల దిగుమతివల్ల దేశానికి 1 కోటి 50 లక్షల రూపాయల విదేశీ ద్రవ్యనష్టంవాటిల్లిందని శ్రీ శుక్లా విమర్శించారు.

ఇట్లా చర్చ సాగుతూవుండగా ఒక సందర్భంలో రైల్వేమంత్రి ప్రమేయం చేసుకొని, "ఇచ్చిన ఆర్డర్లే మేం ఇచ్చాం ఇక యీ స్లీపర్లకు విదేశాలలో ఆర్డర్లు ఇవ్వము" అన్నారు ఇంతవరకు ఇచ్చిన ఆర్డర్లను బలపరిచారు, దేశంలో సరఫరా సర్దిగా లేగు గనుక యీ ఆర్డర్లు ఇవ్వవలసివచ్చిందన్నారు

భారత దేశం విదేశాలలో చేసిన యీ స్లీపర్ల పేరాలనుగురించి మాట్లాడుతూ, మనకు దక్కినంత చౌకగా మరి ఎవ్వరికీ ఇది దొరకలేదని రైల్వేమంత్రిచెప్పారు ఈ ధరలు చాలాసరసంగా ఉన్నాయన్నారు

కలప సప్లయి వ్యవహారం ఎంత బాగుపడినా, దేశం అవసరాలను తీర్చి అన్నిస్లీపర్లు ఇప్పుడప్పుడే భారతదేశంలో తయారయ్యే అవకాశం కన్పించడంలేదు" అనికూడా ఆయన అన్నారు

దేశంలో స్లీపర్లు ఎక్కువగా పలికినా, వాటని ఇక్కడ కొనే ఏర్పాట్లు చేసుకోవడమే మంచిదని సభ్యులు రైల్వేమంత్రికి సలహా ఇచ్చారు

"అప్పుడు ఆడబ్బు మనదేశంలోనే వుంటుంది ఇతర దేశాలకు పోదు పైగా విదేశీద్రవ్యపు చిక్కులు అంటూగూడా వుండవు" అన్నారు.

శ్రీ శుక్లా ఇల్లా అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత చెప్పినా గూడా, కలపకు సరియైన ధర ఇవ్వడంలేదు అసలు కేంద్రమే, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి, ఈ కలప పరిశ్రమ అభివృద్ధికి 10, 12 కోట్లు పెట్టుబడి పెటడం మంచిది

కేరళనుంచి వచ్చిన మ్యూనిష్టు, కాంగ్రెస్ సభ్యులు, ప్రభుత్వాన్ని, ఈ స్లీపర్లకోసం కేరళకలపను ఉపయోగించవలసిందిగా కోరారు

కొయ్య స్లీపర్లు వున్న మార్గాలలో రైలు ప్రమాదాలు అధికం జరుగుతున్నాయిగాబట్టి వాటని తీసివేసి ఇనపస్లీపర్లను వెయ్యడం మంచిదని శ్రీ మహమ్మద్ ఇమాం (పి ఎస్ పి) సూచించారు

ఈ చర్చలో శ్రీ డి సి శర్మ, సేర్ అచల్ సింగ్, శ్రీ బసప్పలు గూడా పాల్గొన్నారు

సమష్టి ఇంజినీరింగు సర్వీస్ పరీక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 యూనియను పబ్లిక్ సర్వీసు కమిషన్ 1958 జూలైలో ఇండియన్ రైల్వేసర్వీసు ఆఫ్ ఇంజినీర్సు, సెంట్రల్ ఇంజినీరింగు సర్వీసు-ఒకటవ తరగతి సెంట్రల్ ఇంజినీరింగు సర్వీసు—రెండవ తరగతి—మిలిటరీ ఇంజినీర్ సర్వీసు—ఒకటవ తరగతి—ఉద్యోగాలకు అభ్యర్థులను నియమించే నిమిత్తం జరిపిన సమష్టి ఇంజినీరింగు సర్వీసుల పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులపేర్లను అర్హతాక్రమంలో యిస్తూ యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నేడొక పత్రికాప్రకటన చేసింది

ఈ అభ్యర్థుల జాబితాలో 5 గురు షెడ్యూల్డు కులాల అభ్యర్థులు, ఒక షెడ్యూల్డు తెగ అభ్యర్థి వున్నారు

ఒక్కొక్క శాఖలో వున్న ఖాళీలను బట్టి యీ జాబితాలలోని అభ్యర్థులకు ఉద్యోగాలు యిస్తారు ఖాళీల తాత్కాలికసంఖ్య 17 అభ్యర్థుల రోలో నెంబర్లు బ్రాకెట్లలో యివ్వడమైనది

ఈ అభ్యర్థులలో యీ క్రిందివారున్నారు శ్రీ ఎ రామచంద్రరావు-(1605)-, ఐ ఆర్. ఎస్ ఇ, సి ఇ యస్ -ఒకటవ తరగతి-కి మాత్రమే, శ్రీ బై. నాగేశ్వరరావు-(838)-ఐ ఆర్ ఎస్. ఇ సి ఇ ఎస్ ఒకటి, రెండవ తరగతులకు మాత్రమే

ఎలక్ట్రికల్ ఇంజినీరింగుశాఖ, సెంట్రల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగు సర్వీసు మొదటి తరగతి, సెంట్రల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగు సర్వీసు, రెండవ తరగతి, మిలటరీ ఇంజినీరింగు సర్వీసు, ఒకటవ తరగతి—ఎలక్ట్రికల్ మెకానికల్ శాఖలలో ఉద్యోగాలకు ఎంచుకోబడ్డ అభ్యర్థులపేర్లు అర్హతాక్రమంలో ప్రకటించారు అంగులో యీ క్రిందివారున్నారు -శ్రీ అయ్యగారి జగదీష్‌చంద్ర (489) సి ఇ. ఇ ఎస్ ఒకటవ తరగతి, యం ఇ ఎస్ - ఇ అండ్ యం శాఖ—మాత్రమే, శ్రీ పి గోపాలరెడ్డి—(1945)—సి ఇ ఇ. ఎస్ ఒకటవ తరగతి, సి. ఇ ఇ. ఎస్. రెండవతరగతి, యం ఇ ఎస్ మాత్రమే శ్రీ జి వేణుగోపాల్—(749)—సి ఇ ఇ ఎస్ ఒకటవ తరగతి, సి ఇ ఇ ఎస్ —రెండవ తరగతి—యం ఇ ఎస్ మాత్రమే సిగ్నల్ ఇంజినీరింగుశాఖ శ్రీ టి నరసింహారావు-(1263)- టెలిగ్రాఫ్ ఇంజినీరింగు సర్వీసు, ఒకటవ తరగతి —శ్రీ టి నరసింహారావు-(1263)-యస్ వి ఎల్ ప్రసాదరావు,—(848)-ఇండియన్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీల సర్వీసు, ఒకటవ తరగతి శ్రీ -స్ వి ఎల్ ప్రసాదరావు—(848)

విదేశాంగ మంత్రుల సమావేశం

[మే 11-న జెనీవాలో జరిగే అగ్రగామ్య విదేశాంగ మంత్రుల సమావేశంపై శ్రీ పాల్ ఎల్ ఫోర్డ్ వ్రాసిన వ్యాసం నిన్నటి సారస్వతానుబంధంలో ప్రచురించాము దానిలో తుదిభాగాన్ని పొరపాటువల వదలివేయడం జరిగింది ఆ కొరవను ఇక్కడ ప్రచురిస్తున్నాము సం]

బ్రిటిష్ విదేశాంగమంత్రి సెల్విన్ లాయిడ్, ఫ్రాన్సు విదేశాంగమంత్రి మారిస్ కోవే డీ మర్విల్ ఇట్లా చెబుతున్నారు:

పశ్చిమ బెర్లిన్ స్వాతంత్ర్యం అట్లా నేవుండాలి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సులు బెర్లిన్‌నుంచి బలవంతాన వైదొలగరాదు

జర్మనిని తటస్థం చేయటం అంగీకారంకాదు. అంగువల్ల పరిస్థితి మరింత అధ్వాన్నమవుతుంది

"నిస్సైన్యీకరణ" ప్రశ్నే లేదు అంటే ఐరోపాలో కమ్యూనిస్టు, పాశ్చాత్య బలాలమధ్య ఒక నిరాయుధీకృత మండలాన్ని సృష్టించటానికి వీలుకాదు

నాటోను బలహీనపరిచే పరిష్కారానికి గాని సోవియట్ సైన్యాలు పశ్చిమ ఐరోపాకు అనతిదూరంలో తిష్ట వేసుకొని ఉండగా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు బలాలను ఆ ఖండంనుంచి ఉపసంహరింపవలసివచ్చే పరిష్కారానికి గాని అవకాశంలేదు

సైన్యాల విషయంలో నేమి, ఆయుధాల విషయంలో నేమి ఏ ఒక్క దేశం పట్లనో విచక్షణ చూపే విధంగా నిరాయుధీకరణ ఒప్పందం జరగటానికి వీల్లేదు

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించగు అట్లా గుర్తించటమంటే జర్మనీ విభజనను గుర్తించినట్లే అవుతుంది

స్వేచ్ఛ ఉండేవిధంగా జర్మనిని పునరేకీకరణం చేయాలి, వాస్తవికమైన, పర్యవేక్షణ, కంట్రోలు ఉండే నిరాయుధీకరణ ఒప్పందానికి వీలు కల్గించాలి అనే రెండు నాటో లక్ష్యాలకు అనుగుణంగా ఈ సూత్రాలు రూపొందినవని, ఇవి వాటిని దృఢపరుస్తున్నవనీ భావిస్తున్నారు పశ్చిమ బెర్లిన్‌లో

పొలం ఎలుకలవేట ఖర్చులు: కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23 అధికాహారోత్పత్తి నిబంధనలక్రింద రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరఫరాచేసే మూషిక సంహార కీటకాల ఖరీగులో నూటికి 50 వంతులు కేంద్రప్రభుత్వం భరిస్తుందని, ఆహార వ్యవసాయమంత్రి, లోక్ సభలో యీవేళ శ్రీ భక్తదర్శన్ ప్రశ్నకు లిఖితంగా సమాధానయిస్తూ నల్లడించారు

విద్యార్థులకు పర్యటనలకు గ్రాంటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 విద్యార్థుల పర్యటనల నిమిత్తం 1958-59 వ సంవత్సరంలో వివిధరాష్ట్రాలకు చెందిన 631 విద్యాసంస్థలకు రు 7,86,367 లు గ్రాంటుల క్రింద ఇచ్చారని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలి యివాళ లోక్ సభలో శ్రీ రామకృష్ణగుప్తా, శ్రీ సిద్దనంజప్పలు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు

మంజూరైన గ్రాంటులలో ఆంధ్రప్రదేశ్ లోని 15 సంస్థకు ఇచ్చినరు 20,615 లు, మద్రాసులో 83 సంస్థలకు ఇచ్చినరు 1,03,781 లు చేరి వున్నాయి

షేక్ అబ్దుల్లా కుట్రకేసు

పాక్ రహస్యోద్యోగితో ఉత్తరప్రత్యుత్తరాలు

జమ్మూ ఏప్రిల్ 24 —కాశ్మీర్ కుట్ర నేరంలో ప్రధాన నిందితుడు షేక్ అబ్దుల్లాకు, పాకిస్తాన్ రహస్యశాఖాధిపతి ఖాన్ మహమ్మద్ ఖాన్‌కు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తూ వచ్చాయని, నేడిక్కడ తిరిగి ప్రారంభమైన కాశ్మీర్ కుట్ర కేసు విచారణలో నేరారోపకులు పేర్కొన్నారు

1957 మే 26 న అనంతనాగ్ వద్ద మీర్జా అఫ్జల్ బేగ్ ఇంటనుంచి స్వాధీనము చేసుకున్న పత్రాలలో ఈ విషయమైన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి ఉదాహరిస్తున్న లేఖ ఒకటి దొరికిందని నేరారోపకులు వెల్లడి చేశారు ఈ లేఖలో షేక్ అబ్దుల్లాను, ఆయన సంకేత నామమైన "అస్సాగుల్లా సాహెబ్" అనీ, ఖాన్ మహమ్మద్ ఖాన్‌ను "నియాజీ" అనీ వ్యవహరించారనీ వీరు అన్నారు 18 పుటలున్న యీ ఉర్దూ లేఖను "ప్రియమైన సోదరులకు" అని వ్రాసి, "మీన్ జామదీన్" అని చేవ్రాలు చేశారని నేరారోపకులు తెలిపారు ఈ 'మీన్ జామదీన్' అన్నది అఫ్జల్ బేగ్‌కు సంకేతనామం

ఢిల్లీలో వరుసగా కొన్ని సమావేశాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 ఎనిమిది రైల్వే మండలాల జనరల్ మేనేజర్లకూ, పార్లమెంటు సభ్యులకూ మే 4 వ తేదీనుంచి 9 వ తేదీవరకూ న్యూఢిల్లీలో వరుసగా కొన్ని సమావేశాలు జరుగుతాయి వీటిలో స్థానిక సమస్యలను గురించి చర్చలు జరుగుతాయి రైల్వే మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ఆ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.

క్రిందటినెల రైల్వేల బడ్జెటు పై చర్చ సందర్భంలో రైల్వే మంత్రి యిచ్చిన హామీని పురస్కరించుకుని ఈ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు పార్లమెంటు సభ్యులు చర్చించదల్చిన విషయాలన్నీ పార్లమెంటు సమావేశంలో పరిశీలించడానికి అవకాశం వుండజాలనంగున ఒక్కొక్క రైల్వే మండలానికి సంబంధించిన సమస్యలు ఆ మండలం జనరలు మేనేజరుతో పార్లమెంటు సభ్యులు చర్చించడానికి అవకాశం కల్పిస్తారనికూడా రైల్వే మంత్రి చెప్పారు

ప్రతిజిల్లాలో స్త్రీలకు ప్రత్యేక కళాశాల

సాధ్యపడదని ముఖ్యమంత్రి

ఖమ్మంమెట్టు, ఏప్రిల్ 25 ప్రతి జిల్లాలోను స్త్రీలకు వేరె కళాశాలను ఏర్పాటు చేయడం చాలా కష్టమని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఆంధ్ర బాలికోన్నత పాఠశాల నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు

ప్రధానోపాధ్యాయురాలు శ్రీ ఉదయలింగరావు స్వాగతమిస్తూ ప్రస్తుతం 540 మంది విద్యార్థులు, 22 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వ సహాయంతోను, ప్రజల సహకారంతోను త్వరలో ఇది కళాశాలగా రూపొందగలదని ఆశిస్తున్నామని చెప్పారు శ్రీ పరసా శ్రీనివాసరావు (పాఠశాల పాలకవర్గ అధ్యక్షులు) ప్రసంగిస్తూ భవనాల నిర్మాణానికైన ఖర్చు రు 41 వేలలో ప్రభుత్వం రు 13 వేలు, పురపాలకులు రు 12 వేలు, ప్రజలు తలిమాది ఇచ్చారని తెలిపారు

శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజల సంపూర్ణ సహకార సానుభూతులుంటేగాని విద్యావ్యాప్తి జరగదన్నారు. ఎంతో అభివృద్ధిచెందినదనుకున్న ఆంధ్రప్రాంతంలోనే రెండుమూడు మహిళాకళాశాలలకు మించి లేవన్నారు కళాశాల కావాలని కోరుముందు ఈ పాఠశాలకు వసతిగృహం, ఆటస్థలం వంటివి సమకూర్చి ఆదర్శప్రాయంగా చేయాలని అయితే ప్రజలు ముందుకొస్తే ప్రభుత్వం తన బ్యాత నెరవేర్చగలదనీ హామీ నిచ్చారు విద్యార్థినులు శ్రీమతి ఇందిరా గాంధీని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయి నందుకోవాలని కోరారు.

సర్వదా కోరండి
కావేరి సూపర్ సబ్బు
మందు గుణమున్న బాయిలబ్ సబ్బు
చాల్ మూగ్రా నూనె కలిగి వున్నది

తయారీదారులు:
మేట్టూరు కెమికల్ & ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్
మేట్టూరు డామ్, ఆర్. ఎస్. సేలం జిల్లా
మేనేజింగ్ ఏజెంట్లు: శేషసాయి బ్రదర్స్ ట్రేడింగ్ లిమిటెడ్



MC/TE/392

వేలం నోటీసు

ఆటవీశాఖద్వారా కొట్టబడిన సుమారు (20) వేల అడుగుల టేకు కలప సుమారు 500 అడుగులు లాట్లలో, మహబూబాబాద్ డిపోలో 30 ఏప్రిల్ 1959 గురువారమునాడు సాయంకాలము 4 ఘంటలకు వేలముద్వారా వి